

2లో...

## రాములబండ గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం..!

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 02, మార్చి 2026 16 పేజీలు







# సిరికొండలో.. అనకొండలు

ప్రజా సమస్యలు గాలికి, కాసులు కాజేసే పనిలో నిమగ్నం...

లీకేజీల మరమ్మతు పేరుతో రూ.7 లక్షలు స్వాహా...



2లో..

దయేరియాతో ఒకరు మృతి, సుమారు 150 మందికి అస్వస్థత...

వీధిలైట్లలోనూ రికార్డుల గందరగోళం...

ఆర్డబ్ల్యూఎస్ ఎంబీ నమోదు పై అనుమానాలు...

రూ.2 లక్షలు ఇస్తే నచ్చిన చోట పోస్టింగ్ ?..

అవినీతి అనకొండ కి జిల్లా అధికారుల ప్రోత్సాహమా?

**సూర్యాపేట బ్యూరో, మార్చి 1 (ప్రభాతవార్త):**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, రెండు పర్యాయాలు శాసనసభ్యుడిగా పనిచేసి అనంతరం తన వృత్తిని నమ్ముకుని శేష జీవితాన్ని గడిపిన నిస్వార్థ రాజకీయ నాయకుడు ఉప్పల మన్సూర్ జన్మస్థలం సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామం. అలాంటి మహనీయుడు జన్మించిన గ్రామం కావడంతో

# పంటల నమోదుకు.. అంతా సిద్ధం

వాలంటీర్ల నియామకం

వాలంటీర్లకు పూర్తయిన శిక్షణ

ముగిసిన ఫార్మర్ రిజిస్ట్రీ

నేడు పంటల నమోదు ప్రక్రియ ప్రారంభం

మరో 30 నుంచి 40 శాతంరిజిస్ట్రీ పూర్తి కావలసి ఉంది. కొందరు రైతులు అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రీ చేయలేకపోయారు. పీఎం కిసాన్ సమ్మన్ నిధి 22వ విడత యూనిక్ నెంబర్ ప్రకారం రైతుల ఖాతాల్లో జమ చేసే అవకాశం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రైతుల సంక్షేమ దృశ్య పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పథకాలన్నీ అర్హులైన రైతులకు అందేలా చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న క్రమంలో రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 28న పూర్తిగా వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేశారు.



2లో..

# విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి

## ఓవర్‌లోడ్‌తో పల్లెర్ల ఫీడర్‌పై తీవ్ర ఒత్తిడి



2లో..

కీలక దశలో పంటలు

నీటి కోసం విద్యుత్‌పై పూర్తిగా ఆధారపడిన రైతులు

అప్రమత్తమైన ట్రాన్స్‌కో

అత్యవసర చర్యల్లో ఫీల్డ్ అధికారులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (ప్రభాతవార్త)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకోవడంతో విద్యుత్ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ప్రధానంగా యాదాద్రి భువనగిరి

## సిరికొండలో "అనకొండలు"..

(మొదటి పేజీ తరువాయి..)

రెండు దశాబ్దాల క్రితం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆ గ్రామం పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అలాంటి చరిత్ర కలిగిన ఆ గ్రామానికి ఒకరు పంచాయతీ కార్యదర్శి, మరొకరు ప్రత్యేక అధికారి రూపంలో రెండు అవినీతి 'అనకొండలు' దూరాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఇద్దరిదీ ఒకే రకమైన మనస్తత్వమని, అవినీతి సొమ్ముపై మక్కువతో ఒకరిని మించి మరొకరు అక్రమాలకు తెరలేపారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పైకి ఘర్షణ పడుతున్నట్లు ప్రవర్తిస్తూ, లోలోపల కుమ్మక్కై ప్రజా సొమ్మును స్వాహా చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం?**

సిరికొండ గ్రామం మొత్తె మండల పరిధిలో రెండవ అతిపెద్ద గ్రామం కావడం, ఆర్థిక సంఘం నిధులు అధికంగా రావడం వీరికి కలిసొచ్చిన అంశాలుగా చెబుతున్నారు. లీకేజీల మరమ్మతులు, వీధిలైట్లు ఏర్పాటు తదితర పనులు చేసినట్లు ముందుగానే తమ సొంత డబ్బులు ఖర్చు చేసినట్లు రికార్డులు సృష్టించి సుమారు రూ.7 లక్షలు డ్రా చేసుకున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి గ్రామపంచాయతీలో ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవని గ్రామస్తులు బహిరంగంగానే చెబుతున్నారు.

**లీకేజీలే డయేరియాకు కారణమా...?**

నిజంగా లీకేజీలకు మరమ్మతులు చేసి ఉంటే గ్రామంలో డయేరియా సోకి ఒక మహిళ మృతి చెందడం, సుమారు 150 మంది అస్వస్థతకు గురికావడం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారుల నివేదికలో కూడా పైప్‌లైన్ లీకేజీల కారణంగా కలుషిత నీరు తాగడంతోనే డయేరియా వ్యాప్తి చెందినట్లు పేర్కొనడం గమనార్హం. లీకేజీల మరమ్మతులపై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఎంబీ నమోదు చేశారా? లేక కార్యదర్శిపై అతినమ్మకంతో సంతకాలు చేశారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

**వీధిలైట్ల ఏర్పాటులోనూ అనుమానాలు**

వీధిలైట్ల విషయానికొస్తే, ఒకసారి అమర్చిన లైట్ రెండు సంవత్సరాల లోపు పనిచేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్ కొత్త లైట్ అమర్చాల్సి ఉంటుంది. అయితే సిరికొండలో పాత లైట్ల స్థానంలో కొత్తవి అమర్చినట్లు రికార్డులు సృష్టించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**సస్పెన్షన్ తర్వాత కూడా మార్పు లేదా..?**

డయేరియా ఘటన నేపథ్యంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడమే కాకుండా ఎంపీడీవో, ఎంపీఒలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ బాధ్యుల్లో ఎలాంటి మార్పు కనిపించకపోవడం గ్రామస్తులను ఆగ్రహానికి గురిచేస్తోంది. గతంలోనే ఖర్చు చేసినట్లు రికార్డులు సృష్టించి డబ్బులు స్వాహా చేయడం ద్వారా అవినీతి పట్ల ఉన్న మక్కువ స్పష్టమవుతోందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

**పోస్టింగ్ కోసం రూ.2 లక్షల భేరసారాలు...?**

ఇదిలా ఉండగా, సస్పెండ్ అయిన పంచాయతీ కార్యదర్శిని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకోసం రూ.2 లక్షల వరకు చెల్లించాలని భేరసారాలు సాగుతున్నాయన్న ప్రచారం ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తోంది. పేర్కొన్న మొత్తం చెల్లిస్తే అదే మండలంలో సమీప స్థానంలో పోస్టింగ్ ఇచ్చేలా జిల్లా స్థాయి అధికారులతో అంగీకారం కుదిరిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అవినీతి అధికారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ప్రజా సంక్షేమం కోసం పని చేసే సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిరికొండ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పంటల నమోదుకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

ఉంది. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఫార్మర్ రిజిస్ట్రీ విజయవంతం చేయడంలో ఎంతగానో కృషి చేశారు. రిజిస్ట్రీ చేయించుకుని రైతులు త్వరగా చేయించుకోవాలని అధికారులు సూచించినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో రైతుల వివరాలు నమోదు చేయలేకపోయారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి కాగానే పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి పంటల నమోదు ప్రక్రియ ప్రారంభంకానుంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు 33 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 మండలాలు ఉన్నాయి. ఇక నేటి నుంచి పంటల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకుగాను వాలంటీర్లను నియమించారు. వారికి శిక్షణ కూడా ఇచ్చారు. దీంతో పంటల నమోదు ప్రక్రియకు మార్గం సుగమయింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాలంటీర్లను నియమించారు. రెవిన్యూ గ్రామానికి ఒక వాలంటీర్ ప్రకారం ఏఈవోలు పూర్తి బాధ్యత తీసుకొని వారిని ఎంపిక చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే పారితోషకం తక్కువగా ఉందని వాలంటీర్లుగా చేరేందుకు ఎంతోమంది ఆసక్తి చూపలేదు. రోజుకు 700 రూపాయలు ఇస్తామని పేర్కొనడంతో కొందరు ముందుకు వచ్చారు. ఒక్కొక్క బై నెంబర్ కు 7 రూపాయలు చెల్లించే విధంగా నిర్ణయించారు. దీంతో నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 261 మంది గాను 250 మందిని నియమించారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా అక్కడ పరిస్థితులకు అనుగుణంగా వాలంటీర్లను నియమించారు. వాలంటీర్లకు యూజర్ ఐడి, పాస్వర్డ్ ఇచ్చి పంటల నమోదు ప్రక్రియకు సిద్ధం చేశారు. ఈనెల 20 నాటికి పంటల నమోదు చేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికను రూపొందించుకున్నారు. పంటలు చేతికి వచ్చే గ్రామాలలో ముందుగా నమోదు చేయాలని నిర్ణయించారు. వరి తోపాటు కంది, పెసర, వేరుశనగ, పత్తి తదితర పంటలతో పాటు కూరగాయల పంటలను కూడా నమోదు చేసే దిశగా అధికారులు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. పంటల నమోదు ప్రక్రియ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ఏ పంట ఎన్ని ఎకరాలలో సాగు చేశారు, ఎంత దిగుబడి వస్తుంది అంచనా వేయవచ్చని అందుకు అనుగుణంగా ధాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రతి సర్వే నెంబర్ లోని బై నెంబర్ వద్ద ఏ పంట వేశారు ఫోటో తీసి పూర్తి వివరాలతో అప్లోడ్ చేయాలి. దీంతో పంటల విస్తీర్ణం పై స్పష్టత వస్తుంది. పంటల నమోదు తో వానాకాలం, యాసంగి సీజన్లలో ఎన్ని ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారో అధికారులు అంచనా వేసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఒక్కొక్క రైతుకు ఎన్ని ఎకరాలు భూమి ఉంది అనే విషయం తెలుస్తుంది. సర్వే నెంబర్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు, పంటల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం రైతులకు ప్రయోజనాన్ని కలిగిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు ఎంతమంది రైతులకు అందజేయాలి, అర్హులు ఎంతమంది, పథకాల అమలుకు ఎంత బడ్జెట్ కేటాయించాలి తదితర అంశాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణను రూపొందించుకోవచ్చు.

# రాములబండ గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం..!

**అంగరంగ వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు**

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ రూరల్ మార్చి 01, ప్రభాత వార్త**

నల్గొండ మండలం రాములబండ గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రామస్తులతో కలిసి రథోత్సవాన్ని స్వయంగా లాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన మాట్లాడుతూ..గ్రామస్తుల ఐక్యతే దేవాలయ ఉత్సవాల విజయానికి బలమని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సీతా రామచంద్రస్వామిని ప్రార్థించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం చారిత్రక ఘట్టమైన రాములబండలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఛత్రపతి శివాజీ మహారాజ్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా మోత్కూరు మండలం బుజలాపురం 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఆత్మకూరు మండలం పల్లెర్ల సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా చేసే ఫీడర్ పరిధిలో ఓవర్‌లోడ్ సమస్య తీవ్రరూపం దాల్చడంతో ట్రాన్స్‌కో అధికారులు అప్రమత్తమయ్యారు. యాసంగి సీజన్‌లో పంటలు కీలక దశలో ఉండటంతో రైతులు సాగునీటి కోసం పూర్తిగా విద్యుత్‌పైనేఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగొచ్చనే భయంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం 45 42 76 విద్యుత్ వినియోదారులకు 99 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం జిల్లాలో మోత్కూర్, చౌటుప్పల్ ,యాదగిరిగుట్ట, మోటకొండూర్, నారాయణపురం మండలాల్లో కొంత ఓవర్ లోడ్ సమస్య నెలకొన్నది.

**సాగునీటి కోసం విద్యుత్‌పై పూర్తి ఆధారం...**

జిల్లాలో వరి పంటలు ప్రస్తుతం అత్యంత కీలక దశలో ఉన్నాయి. భూగర్భ జలాల మట్టం పడిపోవడంతో రైతులు బోర్‌వెల్ మోటార్లను నిరంతరం వినియోగిస్తున్నారు. దీంతో వ్యవసాయ ఫీడర్లపై విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ముఖ్యంగా పల్లెర్ల ఫీడర్ పరిధిలో విద్యుత్ లోడ్ అధికమవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లపై ఒత్తిడి పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఓవర్‌లోడ్‌తో విద్యుత్ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి...విద్యుత్ వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో కొన్ని ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు, తాత్కాలిక అంతరాయాలు తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఓవర్‌లోడ్ కొనసాగితే ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ ఫీడర్లలో వినియోగం పెరగడం ప్రధాన కారణంగా గుర్తించారు.

**అత్యవసర చర్యల్లో ట్రాన్స్‌కో శాఖ...**

పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్‌కో అధికారులు ఫీల్డ్ స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫీడర్లపై లోడ్‌ను సమతుల్యం చేయడంఅదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం లైన్ల పర్యవేక్షణను పెంచడంసిబ్బందిని 24 గంటలు అప్రమత్తంగా ఉంచడంవిద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఇంజినీర్లు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

**రైతుల్లో పెరుగుతున్న ఆందోళన ..**

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. ఓవర్‌లోడ్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పల్లెర్ల ఫీడర్‌పై పెరిగిన ఓవర్‌లోడ్ సమస్య విద్యుత్ శాఖకు సవాల్‌గా మారగా, కీలక దశలో ఉన్న పంటలను రక్షించేందుకు ట్రాన్స్‌కో అధికారులు అత్యవసర చర్యలు చేపట్టడం జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదిలా ఉండగా బుజిలాపురం 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఏడు ఫీడర్లకు ఫీడర్ల వారిగా విద్యుత్ సరఫరా ప్రస్తుతం జరుగుతుంది. ఈ సబ్ స్టేషన్ నుంచి మోత్కూరు పాలడుగు , రాజంపేట ,గుండాల, ఖుపురాయపల్లి ,పల్లెర్ల, పెద్ద పడిశాల, 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ల కు విద్యుత్ సరఫరా అందుతుంది. ప్రస్తుతం ఈ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 20 మెగా వాట్స్ విద్యుత్ సరఫరా డిమాండ్ ఉండగా ప్రస్తుతం 18 మెగావాట్స్ విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఫలితంగా పల్లెర్ల విద్యుత్ ఫీడర్ పరిధిలో ఓవర్ లోడ్ సమస్య నెలకొనడంతో ఈ ఫీడర్ నుంచి సరఫరా వెళ్లే ఎం తుర్కపల్లి, పల్లెర్ల ,చామపూరు విద్యుత్ సబ్ స్టేషన్ ల కు సమస్య తరచూ తలెత్తుతుంది. బుజ్జిలాపురం 132 /11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేయవలసిన 31.5 ఎం వి ఏ పిటిఆర్ ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది.

# నిద్రలో భర్తను సుత్తితో హతమార్చిన భార్య

గుండాలలో అర్ధరాత్రి ఘోరం
పోలీస్ స్టేషన్ ఎదుటే లొంగిపోయిన మహిళ
క్లూస్ టీం ఆధారాల సేకరణ మానసిక స్థితిపై అనుమానాలు, కేసు నమోదు





**గుండాల, మార్చి 1 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల మండల కేంద్రంలో భార్య చేతిలో భర్త హత్యకు గురైన ఘటన తీవ్ర సంచలనం రేపింది. నిద్రలో ఉన్న భర్తపై సుత్తితో దాడి చేసి హతమార్చిన అనంతరం భార్య స్వయంగా పోలీసులకు లొంగిపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం.. గుండాల మండల కేంద్రానికి చెందిన మాదర బోయిన బిక్షం (64) శనివారం అర్ధరాత్రి సమయంలో తన నివాసంలో నిద్రిస్తున్నాడు. అదే సమయంలో ఆయన భార్య మాదరబోయిన ఉపేంద్ర సుత్తితో బిక్షం తలపై బలంగా దాడి చేసింది. తీవ్ర గాయాల కారణంగా బిక్షం అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం ఉపేంద్ర గుండాల పోలీస్ స్టేషన్ ఎదుట నిలబడి ఉండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఆమెను గమనించి విచారించారు. విచారణలో ఆమె తన భర్తను హతమార్చినట్లు ఒప్పుకోవడంతో వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

సమాచారం అందుకున్న వెంటనే క్లూస్ టీం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై యాదగిరిగుట్ట డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు, ఆత్మకూరు సీఐ హనుమంతు, గుండాల ఎస్సై తేజం రెడ్డి, యాదగిరిగుట్ట ఎస్సై రూప శ్రీ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. స్థానికులను విచారించి ఘటనకు దారితీసిన కారణాలపై ఆరా తీశారు.గ్రామస్తుల సమాచారం మేరకు, ఉపేంద్ర మానసిక స్థితి కొంతకాలంగా సరిగా లేదని తెలిసింది. అయితే కుటుంబ వివాదాలు లేదా ఇతర కారణాలపై కూడా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రశాంతంగా ఉండే గుండాల మండల కేంద్రంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మార్చి 13న సూర్యాపేట లేబర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చెయ్యాలి

సి ఐ టి యు

పాలకీడు,మార్చి,1, ప్రభాతవార్త



కార్మికుల హక్కులకై ఈనెల 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలో, 27న హైదరాబాదులో జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధ, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ధనావత్ నెహ్రూ నాయక్ కోరారు. ఆదివారం పాలకీడు మండల కేంద్రంలో నెహ్రూ అధ్యక్షతన సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి పలు డిమాండ్లు చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే నిబంధనను ఎత్తివేయాలని కోరారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల బోర్డులో 2025 సంవత్సరంలో నమోదు చేసిన కార్మికుల జాబితాను చేర్చాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు రెన్యువల్ గడువు ముగిసిన తర్వాత ఒక సంవత్సరం లోపు జరిగే ప్రమాదాలకు బీమా వర్తింపజేయాలని కోరారు. మార్చి 13న సూర్యాపేట లేబర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని, మార్చి 27న హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, ఎస్కే రషీద్, మోలాలి, షేక్ జానీ, పిట్టల అంజి వెంకన్న, మహేష్, బాలు, నాగరాజు, స్వామి, శంకర్, కోటేశ్వరరావు, గోపాల్, అన్నారావు, రూతమ్మ, విజయ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వంరైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్ల లో మాట్లాడుతూ ఇటీవల ఏర్పాటు చేసిన క్యాబినెట్ బేటిలో రైతులకు భరోసా పట్ల ఎంతగానో ఆశ గా ఎదురు చూశారని కానీ చివరకు నిరాశే మిగిలిందని రైతు భరోసాపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా తాజా సమావేశంలో దాని ఊసే ఎత్తకపోవడం గమనార్హమని ఎప్పుడో నవంబర్ లో విడుదల చేయాల్సిన రైతు భరోసా నిధులు మార్చి నెల వచ్చినా జమ చేయక పోవడం బాధాకరమని అన్నారు.ప్రభుత్వం ఏ స్కీం ప్రవేశపెట్టినా పూర్తిగా అమలు కావడం లేదని 500 రూపాయల గ్యాసు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని నూటికి పది శాతం మందికి కూడా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందడం లేదని రేషన్ కార్డుల ప్రక్రియ కూడా నత్త నడకన కొనసాగుతున్నదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శీను, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పేరుకే భరతులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందు స్నేహ భావాన్ని పెంచుతుంది

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 1, ప్రభాతవార్త :**



రంజాన్ మాసంలో ఇచ్చే ఇఫ్తార్ విందులతో హిందూ ముస్లిం సోదరుల మధ్య ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాస్ కృష్ణా గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మీర్ తాహిర్ అలీ మసీదులో మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లా డుతూ ముస్లిం సోదరులు ఉపవాసంతో క్షమా, ఆత్మ శుద్ధి, సేవా భావం పెంపొందుతుందని అన్నారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మైనర్ బాలికను హతమార్చిన ప్రియుడు

మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త





మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ప్రేమపేరుతో మైనర్ బాలికతో సహజీవనం చేస్తున్న తబీరామ్ శనివారం రాత్రి బాలికను హత్య చేసి పారిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఒడిస్సా రాష్ట్రం బొలంగిర్ జిల్లా,బొంగుముండా మండలం, దేవుడా గ్రామానికి చెందిన తబీరాం ,ఇన్స్టాగ్రామ్ లో (16) ఏళ్ల మైనర్ ను ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఊరిలో ఉండలేక బాలిక తల్లిదండ్రులు మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్నారు. తబీరామ్ మూడు నెలలుగా వారితోపాటే వుంటూ మైనర్ తో సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి మైనర్ బాలిక గొంతుకు తాడు బిగించి ఊపిరాడకుండా హత్య చేసిన తబీరామ్ పారిపోయాడు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ సీఐ పిఎన్డి ప్రసాద్, గ్రామీణ ఎస్సై లక్ష్మయ్యలు ఘటన స్థలానికి చేరుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లిదండ్రులు దీనబందు చుర ఫిర్యాదు తో ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న తబిరం కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

## ముకుందాపురంలో ప్రమాదకరంగా విద్యుత్ లైన్

**నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంము కుందాపురం గ్రామ పంచాయతీ లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆ గ్రామ వార్డు సభ్యుడు పగిడిపల్లి సైదులు విద్యుత్ అధికారులను కోరారు. గ్రామం లో ని ఒకటో వార్డు లో ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలు చేతికి అందేంత కిందికి ఉన్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రహదారి నేరేడుచర్ల నుంచి వయా దాచారం, అన్నారం మీదుగా సూర్యాపేటకు ఆర్టీసీ బస్సుతో పాటు ఇతర వాహనాలు నిత్యం వెళ్తుంటాయనీ,ధాన్యం ఇతర లోడ్లతో ట్రాక్టర్లు, లారీలు వెళ్తుంటాయని తక్షణమే సమస్య పరిష్కరించకపోతే ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ట్రాన్స్ కో లైన్ మెన్, ఇతర అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## అర్వపల్లిలో కోతుల బెడద నివారణకు పంచాయతీ చర్యలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 01 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా తీవ్రమైన కోతుల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో కోతులను పట్టించే కార్యాచరణను ప్రారంభించారు. సీతారాంపురం ఆవాస గ్రామం 9వ వార్డు మెంబర్ అంకిరెడ్డి ప్రవీణ్, 10వ వార్డు మెంబర్ మాతంగి రేణుక, సైదులు తమ తమ వార్డుల్లో కోతుల సమస్య తీవ్రతను పంచాయతీకి తెలియజేశారు. కోతుల పట్టింపు కార్యక్రమానికి సీతారాంపురం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వార్డు సభ్యుల సమక్షంలో విరాళాలను అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతారాజు శ్రీను, గుర్రాల సంతు, గుర్రాల నవీన్, కుర్రే రాజీవ్, మురళి, ఓర్సు చిరు, దేశాపాక మహేష్, గణేష్, మాతంగి వెంకన్న, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ చర్యలు విజయవంతం అవుతాయని సర్పంచ్ విద్యాసాగర్ రావు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**చిలుకూరు, మార్చి 1, ప్రభాత వార్త**

:రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య దంపతులు ఆధ్వర్యంలో ఆదివారం ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామంలో ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముస్లింల సోదరుల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమని సర్పంచ్ని అభినందించారు

## సొంత గడ్డకు మేలు చేయాలన్నతపన పైళ్లది




**వలిగొండ మార్చి 1 ప్రభాతవార్త :**

అమెరికాలో ఉన్నత స్థానంలో ఉండి కూడా సొంత గడ్డకు ఏదో మేలు చేయాలన్న తపన ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి ది అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న 20 వసంతాల వేడుకకు ఆయన ఎన్ఆర్ఐ పైళ్ల మల్లారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ఎంతో ఎత్తుకు ఎదిగిన తను పుట్టిన ఊరును, గడ్డను మరువకుండా తన ప్రాంత ప్రజలు బాగుండాలని ఎన్నో కష్టాలకు ఓర్చుకొని తన ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ను నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు మేలు చేశారని, ఇవే కాకుండా ఎన్నో మౌలిక వసతులను కూడా కల్పించారని, ఇలాంటి వ్యక్తి మన ప్రాంత వాసి కావడం గర్వంగా ఉందని కొనియాడారు. ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి మాట్లాడుతూ నేను 10వ తరగతి చదివేటప్పుడు కాలినడకన నడుచుకుంటూ వచ్చి చదువుకునేవారేమని,10వ తరగతి అయిన తర్వాత చదువుకోవడానికి ఈ ప్రాంతంలో కాలేజీలు లేకపోవడం వలన దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం జరిగిందని ఇలాంటి కష్టం నా ప్రాంత ప్రజలకు రాకూడదని దృఢ నిశ్చయంతో కాలేజీ నిర్మాణం కోసం 2002 నుండి ప్రయత్నం చేస్తున్నానాని,అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కూడా అనుమతి కోసం కోరానని అన్నారు. అదే సమయంలో అమెరికా పర్యటన కోసం వచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డిని అమెరికాలో కలిసి వలిగొండలో కాలేజీ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనుమతి ఇస్తానని హామీ ఇచ్చారు అదే మాట నిలబెట్టుకున్నారని, కాలేజీ నిర్మించడానికి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వద్దకు వెళ్లి అనుమతి ఇచ్చేవరకు ఆయన ప్రయత్నం ఆయన చేసి చివరకు అనుమతి సాధించారని అన్నారు. కాలేజీ నిర్మాణంతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలో ఉండాలని నిర్మించానాని, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఎంత త్యాగానికైనా పూనుకుంటానని, కాలేజీలో, స్కూల్లో మరవతుల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కళాశాలలో విద్యార్థుల కోరిక మేరకు కంప్యూటర్ విద్య కోసం అన్ని ఏర్పాట్లు చేస్తానని, కాలేజీ చుట్టు ప్రహరీ కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండి సొంత ప్రాంతానికి ఏదో ఒక రూపంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సురేందర్, రసమయి బాలకిషన్ ల పాటలు, విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలు ఎంత గానో ఆకట్టుకున్నాయి. కళాశాల 20వసంతాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ాకాలేజీ పూర్వ విద్యార్థులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని, ఎన్నారై పైళ్ల మల్లారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2004 నుండి 2026 వరకు పనిచేసిన అధ్యాపకులు,చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ లపై వెళ్లేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించవద్దు

**నడిగూడెం, మార్చి 1, ప్రభాతవార్త**



:రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు బంగారు ఆభరణాలను ధరించవద్దని, మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు కూడా ఆభరణాలు ధరించవద్దని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. బంగారం ధర పెరగడంతో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ కేసులు పెరుగుతున్నాయన్నారు. పిల్లల చెవులకు, ముక్కుకు బంగారు ఆభరణాలను పెట్టవద్దన్నారు. పిల్లలను ఒంటరిగా బయటికి పంపవద్దని నిర్మానుష్య ప్రాంతాలలో ప్రయాణం చేయవద్దన్నారు. అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వవద్దని ప్రయాణం సాధ్యమైనంత వరకు హైవేలు రద్దీ రహదారులపై కొనసాగేలా చూసుకోవాలన్నారు. మహిళలు ఒంటరిగా గృహాల్లో ఉన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తలుపులకు, గేట్స్ కు తాళం వేసి ఉంచాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఎక్కువగా మాట్లాడవద్దని, గృహాల్లో ఒంటరిగా ఉన్నామని ఎవరికి సమాచారం ఇవ్వవద్దన్నారు. గృహాల్లో బంగారాన్ని ఉంచవద్దని బ్యాంకు లాకర్స్ లో భద్రపరచుకోవాలన్నారు. అపరిచితులు వీధుల్లో తిరిగితే సమాచారం ఇవ్వాలన్నారు. చైన్ స్నాచింగ్ కేసులు పెరుగుతున్నాయని బంగారం ధర పెరగడమే కారణమన్నారు. అనుమానం వస్తే వెంటనే 100/112 నంబర్ కు కాల్ చేయాలని ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ నిధుల కోసం కృషి చేస్తా



**ము నగాల, మార్చి1, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్, బీసీ సంక్షేమ భవన్ నిర్మాణం కోసం తన నిధుల నుండి ఆర్థిక సహకారం అందిస్తానని రాజ్యసభ ఎంపీ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారని, నరసింహుల గూడెం గ్రామ పెద్దలు కుచెం నరసయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, గ్రామంలో కమ్యూనిటీ హాల్, బీసీ సంక్షేమ భవన్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ ఆదివారం హైదరాబాద్ విద్యానగర్ బీసీభవన్లో ఎంపీ కృష్ణయ్యను నరసింహు లగూడెం గ్రామ గౌడ సంఘం ప్రతినిధులతో కలిసి తాను ప్రత్యేకంగా సమావేశమై, గ్రామంలో కమ్యూనిటీ హాల్, బీసీ భవన్ నిర్మాణానికి సహకరించాలని విన్నవించగా స్పందించిన ఎంపీ కృష్ణయ్య ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో కమ్యూనిటీ హాల్, బీసీ సంక్షేమ భవన నిర్మాణాలకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు నరసయ్య తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జి. హనుమంతరావు, పెద్ది నాగరాజు గౌడ్ , భీముడుగౌడ్ , శ్రీహరి గౌడ్, పాండు గౌడ్ , గోపి గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్,వీరబాబు గౌడ్ సహా పలువురు పాల్గొన్నారు.

## భారతీయ సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక

**మునగాల, మార్చి1, ప్రభాతవార్త :**

కళారంగ అభివృద్ధికి యువతలో కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వాలు ప్రోత్సాహకరం అందించాలి అని,భారత కళా రంగం నాట్య భంగిమల పట్ల విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు పాఠశాల దశ నుండేఅవసరమని, మోహిని అట్టం జాతీయ కళాకారని, డాక్టర్ కళా మండలం రచితా రవి అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తెలంగాణ విద్యా మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్ష అభియాన్ సారథ్యంలో (స్టిక్ మేకే)సంస్థ వారిచే కళా రంగం నాట్య భంగిమల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కళా రంగం ప్రతీక, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అభిరుచి కలవారు నాట్య రంగాన్ని ఎంచుకొని ముందుకు కొనసాగాలని మోహిని అట్టం జాతీయ కళాకారని, డాక్టర్ కళా మండలం రచితా రవి కోరినారు.ఆమె ఈ సందర్భంగాజాతీయ కళాకారిణి, కేరళ సాంప్రదాయ నృత్యం మోహిని అట్టం కళారూపాన్ని ప్రదర్శించి, నాట్య భంగిమలను విద్యార్థుల చేత చేయించడం జరిగింది, కళారంగం నాట్య నృత్య భంగిమల ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానోఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీత రాణి, చిత్రపు నీలా లోహిత్, విద్యార్థినీలు పాల్గొన్నారు. స్టిక్ మేకే కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సలీం షరీఫ్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక



**నడిగూడెం, మార్చి 1, ప్రభాతవార్త :**

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం తెలంగాణ విద్యా మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్ష అభియాన్ సారథ్యంలో స్టిక్ మేకే సంస్థ వారిచే కళా రంగం నాట్య భంగిమల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కళా రంగం ప్రతీక, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అభిరుచి కలవారు నాట్య రంగాన్ని ఎంచుకొని ముందుకు కొనసాగాలని మోహిని అట్టం జాతీయ కళాకారని, డాక్టర్ కళా మండలం రచితా రవి కోరారు. జాతీయ కళాకారిణి, కేరళ సాంప్రదాయ నృత్యం మోహిని అట్టం కళారూపాన్ని ప్రదర్శించి, నాట్య భంగిమలను విద్యార్థుల చేత చేయించడం చేయించారు. కళా రంగం నాట్య నృత్య భంగిమల ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి సునీత, చిత్రపు నీలా లోహిత్, విద్యార్థినీలు పాల్గొన్నారు. కళారంగా అభివృద్ధికి భారత యువత ప్రోత్సాహకరం అందించాలని, భారత కళారంగం నాట్య భంగిమల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించాలని స్టిక్ మేకే కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ సలీం షరీఫ్ తెలిపారు.

## మధ్యాహ్న భోజనానికి స్టీమ్ రైస్

**నడిగూడెం, మార్చి 1, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించేందుకుగాను ఈ నెల నుండి స్టీమ్ రైస్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతము సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ ముద్దగా ఉండడంతో విద్యార్థులు తినేందుకు ఇష్టపడడం లేదు. సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పోషకాలతో కూడిన స్టీమ్ రైస్ తో మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ధాన్యాన్ని పాలిష్ చేయడానికి ముందు నీటిలో నానబెట్టి ఆవిరితో ఉడికించిన తర్వాత ఎండబెట్టి స్టీమ్ రైస్ తయారు చేస్తారు. బియ్యం కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. వీటి ద్వారా విటమిన్ బి, ఐరన్, మెగ్నీషియం ఎక్కువగా లభిస్తాయి. పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని పేద విద్యార్థులకు అందజేస్తే భోజనం చేసే విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు ప్రభుత్వ లక్ష్యము, పథకం ఉద్దేశం అమలు జరుగుతుంది. ఈ నెల నుంచి స్టీమ్ రైస్ ప్రభుత్వ పాఠశాలలకు అందజేసే విధంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 979 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అంతేకాకుండా సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు కూడా ఉన్నాయి. వీటిలో సుమారు 1,29,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది.

## మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం

**నడిగూడెం, మార్చి 1, ప్రభాతవార్త :**

జిల్లాలో విబిజి రాంజీ పథకం కింద మహిళా సమైక్య భవనాల నిర్మాణము కొనసాగుతుంది. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 579 మహిళా సమాఖ్యలు ఉన్నాయి. జిల్లాలో భవనాల నిర్మాణ లక్ష్యం 339 కాగా 295 మహిళా సమాఖ్య భవనాలు నిర్మించాలని నిధులు మంజూరు చేశారు. దీంతో భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఒక్కొక్క భవనానికి 10 లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేశారు. గత కొంతకాలంగా పక్కా భవనాలు లేక సమావేశాలు నిర్వహించుకోవడానికి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామాల్లో స్థలాలను సేకరించి అనుమతులు కూడా ఇవ్వడంతో నిధులు మంజూరు చేయగా భవనాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సాధ్యమైనంత తొందరలో భవనాల నిర్మాణం పూర్తి గావించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు

# బుద్ధవనం చేరుకున్న దమ్మ పాదయాత్ర

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త మార్చి 1**

గౌతమ బుద్ధుని శాంతి సందేశంతో ప్రజలను మేల్కొల్పుతూ సాగిన మూడవ దమ్మయాత్ర ఆదివారం సాయంత్రానికి బుద్ధవనం చేరుకుంది. దమ్మయాత్ర బుద్ధవనం చేరుకున్న సందర్భముగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్ లతో కలిసి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య దమ్మయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. బంజారా నృత్యాలతో, కోలాటాలతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో, స్థానికులు, బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో దమ్మయాత్ర బృందానికి అడుగు అడుగున పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 403 కిలోమీటర్ల పాదయాత్ర తో వచ్చిన థాయిలాండ్, భారతీయ బౌద్ధ భిక్షువులకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుద్ధవనములోని అశోక ధర్మ చక్రం వద్ద బౌద్ధ భిక్షువుల పాదాలను కడిగారు. థాయిలాండ్ నుండి బౌద్ధ దమ్మయాత్ర ద్వారా తీసుకురాబడిన బుద్ధ ధాతువులను బుద్ధ వనం ప్రధాన ద్వారం నుండి స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్, అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్థ లతో కలిసి బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధ ధాతువులను ఊరేగింపుగా తీసుకువచ్చి మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో సందర్శకుల సందర్శనార్థం అందుబాటులో ఉంచారు. మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిలను వెలిగించిన అనంతరం ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ సంఘ



థాయిలాండ్ అధ్యక్షులు పర సంగ్ సక్ కోవిడో ప్రధాన బౌద్ధ భిక్కు ఆధ్వర్యంలో థాయిలాండ్ భిక్షువులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భిక్షులతో సుమారు 403 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి బుద్ధవనం చేరుకున్నారన్నారు. థాయిలాండ్ రాజకుటుంబం నుండి మహా థాయ్ ఈ దమ్మయాత్రకు సహకారం అందించారని తెలిపారు. గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ దమ్మయాత్రకు ప్రారంభం నుండి ముందుండి నడిపించారన్నారు. అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్థ హిట్టెంబరి, లతరాజా ఫౌండేషన్ అధ్యక్షులు కేకే రాజా దమ్మ యాత్ర విజయవంతం చేసేందుకు భాగస్వాములు అయ్యారని తెలిపారు బిఎస్ఐ తెలంగాణ అధ్యక్షులు పరంధాములు ఆధ్వర్యంలో బిఎస్ఐ సభ్యులు తెలంగాణలో కొనసాగిన దమ్మయాత్రకు సేవలు అందించారని అన్నారు. 29 రోజులు పాటు కొనసాగిన దమ్మయాత్రలో "సాతి" అనే శునకం బౌద్ధ బిక్షువులతో పాటు నడుస్తూ పాదయాత్రలో పాల్గొని ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్సై ముత్తయ్య, స్థానిక కౌన్సిలర్లు, బౌద్ధాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## గుంటిక గూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి1**



మండలంలోని గుంటిక గూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మరియు గ్రామ సర్పంచ్ సుగుణ లోహిత్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కీసర నరసింహారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ డెలికేట్ మెంబర్ ముంగి శివ మారయ్య, సీనియర్ నాయకులు మే రెడ్డి జైపాల్ రెడ్డి, మేరెడ్డి రాజేందర్ రెడ్డి, జి రవీందర్ రెడ్డి, గుడిసె శంకరయ్య, మేరెడ్డి వెంకటరమణ, కంచి పాపయ్య, అక్కి శ్రీనివాస్, తరి నరసింహ, అక్కి నారాయణ, తరి చిన్న మారయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల భాదతో ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ రైతు మృతి

**గుర్రంపోడు, మార్చి 1,ప్రభాతవార్త**

:అప్పుల భాదతో ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని తెరాటిగూడెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కన్నెబోయిన గోవింద్ (55) తనకున్న మూడు ఎకరాల భూమితోపాటు మరో ఏడు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాడు. దిగుబడి లేక 8 లక్షల రూపాయల అప్పు అయ్యింది. అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హడావుడిగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుని తమ్ముడు కన్నెబోయిన రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు. పోలీసులు తెలిపారు మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.



## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 1:**

విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కాతోజు ఎల్లయ్య చారి అధ్యక్షతన హాలియా మున్సిపాలిటీ నూతన చైర్మన్, కౌన్సిలర్లను హాలియాలోనీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్ర రెడ్డినీ, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజాహర్, చెరుకుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు,ఎడవెల్లి మేరి రంజిత్ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కంచోజు కృష్ణమాచారి, పోలోజు శేఖరా చారి, నాగార్జున పరిపూర్ణాచారి, నాగార్జున బ్రహ్మాచారి, బొడ్డుపల్లి ద్రోణాచారి, శ్రీనివాస్ చారి, సొనగంటి యుగేంద్ర చారి, సత్యనారాయణ చారి, లక్ష్మణాచారి, శంకరాచారి, సైదాచారి, శ్రీనివాస్ చారి, ఆంజనేయ చారి, వెంకటాచారి, నాగ చారి, రాజయ్య చారి, గణేష్ చారి, రమేష్ చారి, శివ చారి, అశోక్ చారి, జయరామ్, యాదగిరి చారి, లక్షీ మ్రపతి చారి, హనుమంతరావు, శ్రీమన్నారాయణ, దుర్గ చారి, రామ్మూర్తి చారి, శ్రీధర్ చారి,పురోహితులు గొట్టేముక్కల నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధరావత్ విజయ చక్రునాయక్ కు చిరు సత్కారం

**సూర్యాపేట, మార్చి 01, ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని 5 వ వార్డ్ వస్త్రం తండ వాసులైన స్థానిక మహిళామణులు వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి ధరావత్ విజయ చక్రునాయక్ ఇంటికి విచ్చేసి చిరు సత్కారం చేసి కేక్ కట్ చేయించి కౌన్సిలర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఓడిన కూడా వార్డు ప్రజల మధ్యే ఉంటూ ఏ సమస్య ఉన్నా నాకెందుకులే అనుకోకుండా సహాయం కావాలని వచ్చిన ప్రతి ఒక్కరికీ తన వంతు సాయం అందించారు.అలాగే తనకు వచ్చిన వైద్య వృత్తి తో ఎంతోమంది పేదలకు నిస్వార్థంగా ఆరోగ్య సేవలు అందించారు కనుకే ఈరోజున మేమంతా కలిసి



కట్టుగా ఉండి కౌన్సిలర్ ధరావత్ విజయ చక్రునాయక్,గెలిపించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.సత్కరించిన వారిలో శ్రావణి ,సుశీల , సుప్రీయ, శిరీష తదితరులు ఉన్నారు.

## లైవ్ ఫిష్ మార్కెట్ షాప్ ప్రారంభోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 1:**

హాలియా కేంద్రంలోని అంగడి బజార్ నందు రెడ్డి లైవ్ ఫిష్ మార్కెట్ షాప్ ను తి.రీ ఫౌండేషన్ చైర్మన్ , హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రోప్రైటర్ నూకల గోపి రెడ్డి హాలియా ప్రాంత ప్రజలకు సముద్ర మాంసాన్ని, ఆరోగ్యకరమైన చేపలను అందజేయాలనే ఆకాంక్షతో హాలియా నందు లైఫ్ ఫిష్ మార్కెట్ ను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు వడిత్యా రాజు, ఎరనాగుల సైదులు, రమావత్ కృష్ణ, రాజేష్, కదారి సైదులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి అశోక్, కరాటె మాస్టర్ వెంకట్, కిలారి దుర్గా ప్రసాద్, స్థానిక వ్యాపారులు నాగేశ్వరరావు, అబ్దుల్లా, వట్టె నరేష్ యాదవ్, మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సమాఖ్య భవన్ నిర్మాణానికి ముగ్గు పోసిన ప్రజాప్రతినిధులు

**జాజిరెడ్డిగూడెం మార్చి 01 (ప్రభాత వార్త)**



:గ్రామ పంచాయతీలో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన్ పనులకు శుభారంభంగా ముగ్గు పోసే కార్యక్రమం ఆదివారం జరిగింది. గ్రామ సర్పంచ్ చెరుకు వెంకటమ్మ-వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఏ ఈ కుమారస్వామి నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. వార్డ్ సభ్యులు గైగుల్లా ప్రశాంతి శ్రీధర్, ఖమ్మంపాటి మధుసూదన్, కాంగ్రెస్ మండల నాయకులు చిక్కుల శేఖర్, గైగుల సతీష్, శ్రీకాంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.మహిళల కార్యకలాపాలకు, సమావేశాలకు ఈ భవన్ కీలకంగా ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## దామెర శ్రీనివాస్‌కు ఎంఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు ఇవ్వాలి

**సూర్యాపేట, మార్చి 1 ప్రభాత వార్త :**

జిల్లా పరిధిలోని, తిరుమలగిరి మండలంలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న దామెర శ్రీనివాస్‌కు మండల విద్యాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు ఇవ్వకపోవడం సరైన విధానం కాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా శాఖ అభిప్రాయపడింది. రాష్ట్రంలోని ఇతర మండలాల్లో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్న నేపథ్యంలో తిరుమలగిరిలో మాత్రం అది అమలు కాకపోవడం వివక్షతగా కనిపిస్తోందని పేర్కొంది.దామెర శ్రీనివాస్ అనేక సంవత్సరాలుగా పనిచేసిన పాఠశాలలను పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ నిధుల సహకారంతో అభివృద్ధి చేసిన చరిత్ర ఉందని నాయకులు తెలిపారు. పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఊట్కూరి జానకి రాములు, ధరణికోట రవి కుమార్, యర్రంశెట్టి చలమంద రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి అరవింద్, కస్తూరి కిషన్ ప్రసాద్, జిల్లా నాయకులు కటకం నరసింహ స్వామి, గన్న శ్రీనివాస్, దంతాల జోహార్, నక్కపోతు శ్రీనయ్య, మహ్మద్ షఫీ, శ్రీనివాస చారి, నోముల వైంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తుంది.

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

మునుగోడు మార్చి 01 ప్రభాత వా





రాష్ట్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్, టీజీఈడబ్ల్యూఐడిసి ఎం.డి గణపతి రెడ్డి తో కలిసి రాజగోపాల్ రెడ్డిభూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాట్లాడుతూ మునుగోడులో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి మునుగోడు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. .మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదని అన్ని కులాల వారు అన్ని మతాల వారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం అన్నారు. ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలేనని ఈ పాఠశా లలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసి మెలిసి చదువుకోవచ్చు అన్నారు. గత ప్రభుత్వం విద్య, వైద్యం గాలికి వదిలేసి కొందరికి బర్లు, గొర్లు , చేప పిల్లలు ఇచ్చారని విమర్శించారు. విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయిందని అన్నారు. కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలన్నారు. బడ్జెట్లో 10 నుండి 15 బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుందని బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గంమేనని ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందని మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం శుభ పరిణామం అన్నారు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కామెంట్స్..**

..నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగేందర్ రెడ్డి, ఏపిఎం భాస్కర్, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, వివిధ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి....

**చండూరు, మార్చి1, ప్రభాతవార్త:**

చండూరు మండలం శాలివాహన సంఘం సర్వసభ్య సమావేశాన్ని స్థానిక భవాని ఫంక్షన్ హాల్లో ఆదివారం మండల అధ్యక్షులు ఎర్రజెల్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహనులు రాజకీయాలకు అతీతంగా ఎదగాలని అన్నారు. చండూరు మున్సిపాలిటీలో ప్రభుత్వం శాలివాహనులకు 10గుంటల భూమి కేటాయించి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా శాలివాహనులకు సబ్సిడీ కింద ప్రభుత్వం లోన్ మంజూరు చేయాలని, కుల వృత్తి చేసుకునేవారికి పనిముట్లు అందజేయాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండినవారికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్కూరి రవి, చిట్టిమల్ల



చంద్రమౌళి, ఎర్ర జెల్ల నాగరాజు, ఎర్రజెల్ల రాము, ఎర్రజెల్ల శివయ్య, నీలకంఠం సాయిలు, అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ

ఫోటో:3,4

**చండూరు, మార్చి1, ప్రభాతవార్త:**



మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చండూరు మున్సిపాలిటీలో గల హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో ఆదివారం శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి మాడ పాపయ్యశర్మ, కోశాధికారి వేమవరపు వెంకటరమణశర్మ, ఉపాధ్యక్షులు లోకా వెంకటేశ్వరశర్మ, ఉపాధ్యక్షులు పెద్ది శ్రీధర్శర్మ, సహాయ కార్యదర్శి ఉప్పరి అభిలాష్శర్మ, సహాయ కార్యదర్శి పగిడిమర్రి శ్రీనివాస్శర్మ, ప్రధాన కార్యదర్శులు నరేందర్శర్మ, మాడ వెంకటరమణశర్మ, న్యాయ సలహాదారులు శ్రీధరశర్మ, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భగవద్గీత పారాయణం

**నాంపల్లి, మార్చి1, ప్రభాతవార్త:**

నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో గీత భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్రమైన భగవద్గీత పారాయణం ఘనంగా జరిగింది. గీతా శ్లోకాల మధుర నాదంతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భక్తిభావనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గీత యొక్క ప్రాముఖ్యత, మన జీవన విధానంలో గీత బోధించే ధర్మం, కర్తవ్యనిష్ఠ, సమత్వభావం వంటి అంశాలపై భక్తులకు వివరణ ఇచ్చారు. గీత మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో గీత బోధలను ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి పెద్ద పాపయ్య, ఏరెడ్ల నరసింహారెడ్డి, అంబల్ల చెన్నయ్య, యాదయ్య గౌడ్, సంగేపు పరంధాములు, కామన బోయిన



పరంధములు, అచ్చయ్య, ఎల్ల వెంకటేశం, కామన బోయిన ఈశ్వరయ్య, శ్రీనివాస్, కర్నాటి శ్రీహరి, సందీప్, మహిళ భక్తులు గుర్రం కైలాసమ్మ, ఏరెడ్ల మనోహరమ్మ, సంగేపు భారతమ్మ, నక్క అనురాధ, పున్న పద్మ, సోమేశ్వరి, లలిత, తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ కు బ్రహ్మోత్సవాల ఆహ్వానం.....

**చింతపల్లి, మార్చి1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తీదేడు గ్రామంలో గుట్టపైన శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి వార్షిక( జాతర) బ్రహ్మోత్సవాలు మార్చి 1నుండి 10వతేదీ వరకు జరగనున్నాయి. ఈ పవిత్ర ఉత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ను ఆహ్వానిస్తూ, మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్రెడ్డి ఆలయ అర్చకులతో కలిసి ఆదివారం దేవరకొండ కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామంలోని గుట్టపైన ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయం శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర



బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ సినియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ పురోహితులు సురభి సత్యనారాయణ శర్మ, సురభి కృష్ణమూర్తిశర్మ, సురభి ప్రభాకర్ శర్మలు ఎమ్మెల్యేను బ్రహ్మోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వారివెంట డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, రామావత్ హనుమంతు వున్నారు.

# మునుగోడు వార్త

## సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

మునుగోడు మార్చి 01 ప్రభాత వార్త



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదివారం రైతులకు అందజేశారు. మునుగోడు, చండూరు, నాంపల్లి మర్రిగూడ, గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. మంజూరైన వాటిలో బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, పవర్ గ్రేడర్లు, బ్రష్ కట్టర్లు మొదలగు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి. ఈ పంపిణీ కార్యక్రమం లో చండూరు ఆర్డీవో శ్రీదేవి, వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్, ఏవో పద్మజ, వివిధ మండలాలకు చెందిన ఏవోలు , వివిధ క్లస్టర్ లకు చెందిన ఏఈవో లు పాల్గొన్నారు..

## టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

మునుగోడు మార్చి 01 ప్రభాత వా



కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ టీచర్ గా మారి విద్యార్థులకు గణితం బోధించారు. ఆదివారంకస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. 8వ తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టు బోర్డుపై పాఠాలను బోధించారు. విద్యార్థినిలతో మాట్లాడి వారి విద్య సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి విద్యార్థిని జీడిమడ్ల నైస్లీ కలెక్టర్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో గణితం సబ్జెక్టు పై ఆ విద్యార్థిని విద్య సామర్థ్యాలపై కలెక్టర్ ప్రశంసలు చేశారు. పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థినిలు కష్టపడి శ్రద్ధగా చదువుకొని 100 శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. స్టోర్ రూమ్ ను వంట గదులను పరిశీలించారు. సిద్ధం చేసిన మెనూ వివరాలను అడగగా బియ్యం బాగాలే వని అన్నం మెత్తగా అవుతుందని విద్యార్థులు చెప్పగా వెంటనే నాణ్యమైన బియ్యాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. సరిపడ స్లీపర్ లేకపోవడంతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వెంటనే స్లీపర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు ఉన్నారు.

## జాతర ఆహ్వాన పత్రిక అందజేత.....

**చండూరు రూరల్, మార్చి1, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి గ్రామంలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రికను ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్కు , కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త బోయపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్

**చండూరు, మార్చి1, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 1వ వార్డుకి చెందిన కొలుగూరి వెంకటేష్ అనారోగ్యంతో మరణించారు. ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ఆదివారం మృతుడు వెంకటేష్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 01




మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కలపల్లిలో పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ విద్యా భవన్ హైదరాబాద్ పాఠశాల డైరెక్టర్



బండ రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థుల బహుముఖ ప్రతిభను ప్రశంసించారు. వారి ప్రతిభా పాటవాలు విశేషమైనవని కొనియాడారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, మరింత ప్రోత్స హించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## అయ్యప్ప దేవస్థానం చైర్మన్‌పై భూ ఆక్రమణ ఆరోపణలు

**ఆర్‌డీఓకు కుమ్మర రాష్ట్ర, జిల్లా నాయకుల ఫిర్యాదు**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 01** నార్కట్పల్లిలోని అయ్యప్ప దేవస్థానం చైర్మన్ బెల్లీ వెంకటేశ్వర్లు కుమ్మర్ల భవనం భూమిని ఆక్రమిస్తున్నారనే ఆరోపణలపై కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత ఆధారాలతో శనివారం ఆర్‌డీఓని కలిసి లేఖ అందజేశారు. భూమి ఆక్రమణను వెంటనే నిలిపివేసి, పూర్తి స్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమానికి దిగుతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాధారపు బిక్షపతి, నిమ్మనగోటి వెంకన్న, మిడిదొడ్డి రాజు, రాధారపు దేవయ్య,బొడ్డుపల్లి శంకర్,బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు యాదగిరి, మిడిదొడ్డి లింగస్వామి, కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య, సిలివేరు పరమేష్,పోతుగంటి యాదయ్య,కొడిమాల దుర్గయ్య , పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి సహకరిస్తా

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 0 1



ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్మశాన వాటికకు తనవంతు సహకారంగా ఫెన్సింగ్ చేయిస్తానని గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో నార్కెట్ పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ హామీ ఇచ్చారు. ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన శ్మశానవాటికలో స్నానాల కోసం నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయడం, శ్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం గురించి మాదిగ కుల పెద్దమనుషుల సమక్షంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్‌ను కోరగా ఆయన వెంటనే స్పందించి ఫెన్సింగ్ వేయిస్తానని హామీ ఇవ్వడంతో పాటు తక్షణమే నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చారు. ఆయన ఉదారతకు కుల పెద్ద మనుషులు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నేత ఊట్కూరి శ్రీను కుటుంబానికి పలువురి నాయకుల పరామర్శ

కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త,



కట్టంగూర్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డునెంబర్ ఉట్కూరి శ్రీను మాతృ మూర్తి మృతి చెందగా ఆమె మృతదేహానికి కట్టంగూరు మాజీ జెడ్పిటిసి, టి పి సి సి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహయాదవ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి,వార్డ్ నెంబర్స్,పులకరం శ్రీను ఎకుల సైదులు, ఏనుగు సైదులు, మాజీ వార్డ్ నెంబర్స్ చెరుకు జ్యోతి రామన్న, మునుగోటి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి ఇద్దయ్య, మేడి నాగరాజు, సలయ్య, రాజ్, శ్రీను,తదితరులు ఉన్నారు. అదేవిధంగా నివాళులు అర్పించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను గౌడ్, మాజీ వార్డు నెంబర్లు ఐతగోని సునీత సైదులు గౌడ్, అంతటి నాగమణినాగేష్, ఏనుగు మనస సైదులు గౌడ్, కాపుగంటి గోపి, చెరుకు జ్యోతి రామన్న, ఐతగోని శివ, ఏనుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరి తిరుపతమ్మ మృతికి కాంగ్రెస్ నాయకుల సంతాపం

కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఊట్కూరి తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణవార్త తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. తిరుపతమ్మ పార్థివదేహానికి మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మిట్టపల్లి శివకుమార్, బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, రెడ్డిపల్లి స్వామి, అయితగోని నరసింహ, మర్రి రాజు, గోషిక అంజన్ కుమార్, బొమ్మగాని మహేష్, మద్దెల గణేష్, మేడి విజయ్ కుమార్, వార్డ్ నెంబర్లు అయిత గోని సైదులు, కానుగు శ్రీను, మైనం ఉమా అంబేద్కర్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు ఊట్కూరి శ్రీనును, కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగం

సూర్యాపేట, మార్చి 01, ప్రభాతవార్త

: జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి2026 పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసే డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసీ33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, సోలార్ ఎనర్జీ, యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బై రిమోట్, ఫుడ్ కోర్ట్, స్పేస్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంపులో తల్లిదండ్రులు తమ పిల్లలచే పరీక్షలు చేయించుకుని తమ పిల్లలను డాక్టర్లుగా చూసి ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘిక, జీవశాస్త్రాల విషయాల అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో విద్యార్థులు వివరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జయ సృష్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి లక్ష్మీ మృతి పట్ల మాజీ సర్పంచ్ సంతాపం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 0 1



చెరువుగట్టు ఆవాస గ్రామమైన గుమ్మల బావికి చెందిన పెద్దిరెడ్డి పిచ్చిరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి లక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ వారి నివాసానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. లక్ష్మి మరణం కుటుంబంలో తీరని లోటని పేర్కొంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల నాయకులు విష్ణు, దెందే లింగయ్య, మిర్యాల రమేష్,కొమ్ము అశోక్, దయ్యాల స్వామి, దయ్యాల శంకర్,చీర శంకర్, గ్రామ యువత తదితరులు నివాళులర్పించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూర్ రూరల్ మార్చి 1 ప్రభాతవార్త

మోత్కూర్ పరిధిలోని కొండాపురం గ్రామంలో మన్నె సత్యనారాయణ అనారోగ్య కారణంతో గత కొద్ది రోజుల క్రితం మరణించారు. కుటుంబానికి అండగా మేముంటామని మన్నే వారు ఆదివారం 20500 ఆర్థిక సాయం మన్నే సత్యనారాయణ భార్య మన్నె అండాలకు, కుమారుడు శివప్రసాద్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నె సోమయ్య, మన్నె నర్సయ్య, మన్నె శ్రీను, మన్నె నవీను, మన్నే సత్యనారాయణ, మన్నె వెంకటేశు, మన్నె నరేష్, మన్నె నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 01**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ చివరి సంవత్సరం 25 మంది విద్యార్థులకు వ్యాపార అభివృద్ధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, చార్టెడ్ అకౌంటెంట్ పిల్లి మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పరిశ్రమల స్థాపన నిర్వహణ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యాలు ఉద్యోగ కల్పనపై చర్చ జరుగుతున్న అదృష్ట విద్యార్థులు పరిశ్రమల స్థాపన ఉపాధి కల్పన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహనతో సరియైన ప్రణాళిక నిబద్ధతతో నిర్వహిస్తే విజయం తథ్యమని అన్నారు. అనంతరం పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొల్పిన వివిధ పరిశ్రమలు ముడి సరుకులు వనరులు, ప్రభుత్వం యొక్క వివిధ పథకాలు మరియు సబ్సిడీలు బడుగు బలహీన వర్గాలకు అందించే ప్రోత్సాహకాలు, సిమెంట్



రసాయనాలు మరియు రైస్ ఇండస్ట్రీలను ఉదాహరణగా వివరిస్తూ ముద్ర, టి ఐడియా, పి ఎం ఈ జిపి, పిఎం ఎఫ్ఎంఈ, వంటి పథకాలను విద్యార్థులకు వివరించారు. అవగాహనతో అధ్యయనంతో శ్రమిస్తే విద్యార్థులు వ్యాపార రంగంలో రాణించవచ్చున్నారు. అనంతరం పిల్లి మహేష్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు బడ్జెట్ రూపకల్పన సెక్టార్ వైస్ కేటాయింపులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు వివరించారు. ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ డైరెక్టర్ డా జక్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యు సి సి బి ఎం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, ఎంబీఏ విభాగ అధిపతి డా సబీనా హెరాల్డ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

**లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్**



**కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త,** సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ అన్నారు. ఆదివారం కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నవ్య హాస్పిటల్ నల్లగొండ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన స్థానిక సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఉచిత కంటి వైద్య శిబిరం, లయన్స్ క్లబ్ సూర్యాపేట సహకారంతో కట్టంగూరు కు చెందిన గుడిపాటి ధనలక్ష్మి జ్ఞాపకార్థం కంటి పరీక్షలు నిర్వహించి 50 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం పాటు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగే శ్రీనివాసులు , జిఈటి ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంభు లింగారెడ్డి, క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్ కోశాధికారి పోగుల రాములు, కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బసవోజు వినోద్ కుమార్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, ఐతగోని లక్ష్మీనారాయణ, గోశిక ఉమాపతి, వైద్యులు డాక్టర్ చెరుకు సుహాస్, ప్రియాంక, పవన్, ఎండి సత్తార్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఐ హాస్పిటల్ ఆప్తమాలిక్ అసిస్టెంట్ బంగారు స్వాతి, మేనేజర్ పొడిచేటి నాగేష్ గౌడ్ , గుడిపాటి మురళీధర్ , గుడిపాటి రామలింగయ్య, గుడిపాటి శ్రీనివాసులు, వనమా మనోహర్, లయన్స్ క్లబ్ నూతన సభ్యులు ఐతగోని సత్యనారాయణ, శ్రీపాద నందకుమార్, శ్రీపాద రామకృష్ణ, డాక్టర్ మురళి, ఆకుల సోమేశ్వర్, మాధగోని రామకృష్ణ ఉన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కేతేపల్లి .ప్రభాతవార్త .మార్చి 01** కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తాం అని తెలిపారు.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి తమ ప్రాధాన్యతలో భాగమని ఎమ్మెల్యే



తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతిపల్లి మండల అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్. మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ .పన్నాల రాఘవరెడ్డి .లింగాల వెంకన్న. శ్రీనివాస్ రెడ్డి. ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# టిపిసిసి నేత దైద రవీందర్ ఘన నివాళులు



**కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉట్కూరి శ్రీనివాస్ మాతృమూర్తి ఉట్కూరి తిరుపతమ్మ మృతి చెందడంతో వారి మృతదేహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నరేష్, విజయ్, సైదులు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాగత ద్వారానికి సట్టు సైదులు విరాళం



**కట్టంగూర్, మార్చి 1, ప్రభాతవార్త,** మండలంలోని కలిమెర గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి పునర్నిర్మాణంలో భాగంగా మెయిన్ రోడ్డు నుండి గుడికి వచ్చే మార్గంలో రోడ్డు దగ్గర హనుమాన్ హర్చ్ (స్వాగత ద్వారం) నిర్మాణానికి పోలీస్ డిపార్ట్మెంట్ కి చెందిన సట్టు సైదులు నాగమణి (వల్లాల వాస్తవ్యులు)వారి పెద్ద కుమారుడు సట్టు మహేష్ జ్ఞాపకార్థం నిర్మించేందుకు ముందుకు వచ్చారు. అందుకు అయ్యే ఖర్చును ఆదివారం కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళాల సేకరణలో తోటకూరి యాదయ్య, ఖమ్మంపాటి యాదయ్య,నాగోజు వెంకటాచారి, గద్దపాటి జలంధర్, తండు గిరిబాబుగౌడ్, గాదగోని రామలింగయ్య, కత్తుల యాదగిరి, పూదుటి నరహరి, కత్తుల నర్సింహ ఆర్టీసీ, పూదుటి ఆనంద్, ముస్కు శంకర్, గద్దపాటి వెంకన్న, గద్దపాటి వీరయ్య, కుంచం నరసింహ (డోజర్, కత్తుల నాగయ్య పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# బీసీలకు 50వేల కోట్లు కేటాయించాలి

**డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.**



**దేవరకొండ,మార్చి 01,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు బడ్జెట్లో 50వేల కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జనాభా ప్రాతిపదికన బీసీలకు బడ్జెట్లో 50వేల కోట్ల రూపాయలు తక్షణ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. దానితోపాటు బీసీ సబ్ ప్లాన్ సబ్సిడీతో కూడినటువంటి బ్యాంకుల రుణాలు కాంట్రాక్టర్లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం త్వరితగతిన చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను 8500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత,నారాయణ యాదవ్,వెంకటేష్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండ-రష్మిక వివాహ వేడుకలు

**భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం**



**చింతపల్లి మార్చి ప్రభాత వార్త :** విజయ్ దేవరకొండ-రష్మిక వివాహ వేడుకల సందర్భంగా మండల పరిధిలోని శ్రీ సాయి సన్నిధి బాబా దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి సిబ్బంది ఎదుడొడ్ల వినీల్ రెడ్డి, ముత్యపు వంశీ, దాట్ల వర్మ, జెతిన్ ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా మహా అన్నదానా కార్యక్రమాన్ని నిర్వహించారు... నూతన దంపతులు నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని భక్తులు ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయ్ దేవరకొండ సిబ్బందికి శాలువాతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేసారు..ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

# సాయి మృతి పట్ల సంతాపం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చ్ 01**



నార్కెట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన కానుకుర్తి రామ్మూర్తి కుమారుడు సాయి ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు ఏర్పడినవి. ఎదిగిన కొడుకు మృతితో తల్లిదండ్రుల క్షోభ తీరనిదని మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సాయి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మేడబోయిన శ్రీను, వడ్డగోని రామలింగం,జిల్లా చిన్న,శివశంకర్,సురబోయిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.




## విద్యార్థులు బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**భూదాన్ భూదాన్ పోచంపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**

విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసుకురావాలని ఎం జె పి టి మలక్పేట్ పాఠశాల ప్రిన్సిపల్ టి శ్వేత విద్యార్థులకు సూచించింది, మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని ఆదివారం రోజున సైన్స్ దినోత్సవం భాగంగా భౌతిక శాస్త్రవేత్త సార్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... సార్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ను ప్రపంచానికి చాటి చెప్పారని విద్యార్థిని దశలోనే మెదడుకు పదును పెట్టి జ్ఞానాన్ని పెంచుకున్న వారి అబ్దుల్ కలాం వంటి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే



అవకాశం ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో హరికుమార్, రవి శేఖర్, శ్రీశైలం, మల్లేష్, నవీన్, చంద్రశేఖర్, వీరమ్మ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సంగు రవీందర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త**

అమరజీవి కామ్రేడ్ సంగు రవీందర్ 11వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ లు మాట్లాడుతూ కామ్రేడ్ సంగు రవీందర్ చిన్ననాటి నుండే ఎర్ర జెండా నాయకత్వంలో విద్యార్థులు, యువజనలు, రైతులు, వ్యవసాయ కూలీలు, సంఘటిత, అసంఘటిత కార్మికులు, వృత్తిదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారని అన్నారు. నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా మన హక్కులను కొట్లాడి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో




సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, గంధమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగల అమరవీరుల దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**




ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల దినోత్సవం గుర్తుగా ఆదివారం రోజున మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, కొండమడుగు ఎల్ల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పోతగల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్క స్వామి, చెరుకు వెంకటేష్, కుక్క కుమార్, మూటపురం రవి, నల్ల లింగస్వామి, మూటపురం నవీన్, ఒరుగంటి రాజేష్, కుక్క వినోద్, కొండమడుగు అశోక్, కొండమడుగు నరేందర్, ఎర్రవల్ల నరేష్, మూటపురం పరమేష్, కరగల్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**అడ్డగూడూరు, మార్చి 01 ప్రభాత వార్త:**

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సందర్భంగా శనివారం మండల కేంద్రంలో వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాల్లో విద్య, ఉద్యోగ నియామకాలలో ఉన్న అసమానతలు, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఎమ్మార్పీఎస్ సంఘం ఏర్పడి వర్గీకరణ సాధనే లక్ష్యంగా దాదాపు 30 సంవత్సరాలుగా పోరాటం కొనసాగించిందన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ వారికి వినమ్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్, అధికార ప్రతినిధి పనుమటి



సతీష్, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, మాజీ అధ్యక్షుడు గజ్జెల్లి రవి, సభ్యులు నిర్మాల వెంకన్న, గజ్జెల్లి కృష్ణ, బాలెంల బాబు, బోడ పాండు, పనికెర సూర్య, బాలెంల మల్లయ్య, చుక్క అంజయ్య, మందుల రాము, గూడేపు నవీన్, గూడేపు ఉమేష్, బోడ

## ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**




మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ చైర్మన్ ముస్కురి నరసింహ ఆధ్వర్యంలో గత నెల 22 తేదీన ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించగా ఆదివారం రోజున ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాపోలు వేణు, కర్నాటి నరసింహ, సీత భాస్కర్, ఎలే హరిశంకర్, కూరపాటి స్వామి ,రచ్చ భాస్కర్, దుద్యాల రామకృష్ణ ,కుడికాల బాల నరసింహ,భోగ నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**.మోత్కూరు, మార్చి 01 ప్రభాతవార్త;**

స్వర్ణకారులు ఐక్యమత్యంతో రాజకీయ, విద్యా, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి అన్నారు. ఆదివారం మోత్కూరు మండల స్వర్ణకార సంఘం ఎన్నికలు స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. స్వర్ణకారులు అపారమైన ప్రతిభ కలిగి ఉన్నప్పటికీ సమాజంలో తగిన గుర్తింపు లేక వెనుకబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు..జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ స్వర్ణకారులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. జిల్లా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోత్కూరు మండల స్వర్ణకార



సంఘం అధ్యక్షునిగా అక్కినేపల్లి వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు జయప్రసాద్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారితో పాటు జిల్లా సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లోజు శివకుమార్, మాజీ ఉపాధ్యక్షుడు బోగోజు నరసింహాచారి, ఎన్నికల ఇన్చార్జి కె. శ్రీనివాసాచారి, పూర్ణాచారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎం. బ్రహ్మచారి, టి. మనోహరాచారి, సీనియర్ జర్నలిస్టులు ఎస్.ఎన్. చారి, చేపూరి అనిల్, ఆకవరం శ్రీనివాసులు, నరసింహాచారి, కొల్లోజు నరేందర్, షణ్ముఖాచారి, మోత్కూరు నవీన్, మోత్కూరు జగన్, బోగోజు రవి, సజ్జన మనోహర్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**. మోత్కూర్, మార్చి 01 ప్రభాతవార్త;**



మోత్కూర్ మున్సిపాలిటీలోని భువనగిరి రోడ్డులో ఉన్న శ్రీ మణికంఠ ఆటో ఎలక్ట్రికల్ వర్క్స్ లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో షాపులోని పరికరాలు కాలిపోయి సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ఆదివారం స్థానిక వెల్డింగ్ వర్కర్స్, ట్రాక్టర్ మెకానిక్, ఆటోమొబైల్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బాధితుడు ఏనుగు లింగారెడ్డికి చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా బాధితుడికి అవసరమైన రూ. 37,116 విలువైన కొత్త యంత్రాలను వారు కొనుగోలు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పా వెంకట్ రెడ్డి, ప్రతినిధులు లింగాల జైపాల్ రెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వరరావు, ముప్పా తిరుమలరెడ్డి, ముప్ప మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బీబీనగర్, మార్చి 1 ప్రభాతవార్త:**

మండలంలోని మక్త అనంతారం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను గల నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎస్.వి.రామరాజు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలలో పాఠశాలలను ఉన్నత స్థానాల్లోకి మోడల్ పాఠశాలగా రూపొందించడం జరిగిందని, వరసగా మూడుసార్లు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి స్వచ్ఛ పురస్కారం వార్డులు పొందిన ఏకైక పాఠశాలగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్నా బోయిన కేలేందర్, జిల్లా డీఎంవో పెసర లింగారెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కొత్తపల్లి జోసెఫ్, మండల విద్యా అధికారి సురేష్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధా ధర్మారెడ్డి, నాగయ్య, గీత, హేమలత, సంధ్యారాణి, మమత తదితరులు పాల్గొన్నారు.






# ఆర్యవైశ్యులు సంఘంలో బలీయమైన శక్తిగా ఎదగాలి

**మిర్యాలగూడ, మార్చి 1. ప్రభాతవార్త:.**

ఆర్యవైశ్యులు సంఘటితమై రాజకీయంగా, సామాజికంగా సంఘంలో బలీయమైన శక్తిగా ఎదగాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతరమేష్ అన్నారు. ఆదివారం స్థానిక వాసవి భవనంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నికైన పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్యలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సామాజిక సేవా దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగర్ భార్గవ్, నాగలక్ష్మి ౹్మ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేశ్వర్లు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రాష్ట్ర



నాయకులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జయిని రాములు, గుడు గుంట్ల శరణ్య గణేష్, లకుమారపు సుష్మా శ్రీధర్, గుండా నాగరాజు, మారపు పాండురంగయ్య, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు తెడ్ల జవహర్, రాయపూడి భవాని, శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# సంఘ పటిష్టతకు కృషి చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 1. ప్రభాతవార్త:.**

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, సంఘ పటిష్టతకు కృషి చేయాలని అందుకు ఐఎన్టీయూసీ కార్మికులకు అండగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఐఎన్టీయూసీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సంఘసాధరణ సమావేశం నిర్వహించి సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. యూనియన్ నూతన అధ్యక్షులుగా ఠాగూర్ నాగేందర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి హా ఫీజ్, ఉపాధ్యక్షులుగా ఉప్పల కిరణ్ కుమార్, ఎస్ కె నాగుల్ మీరా, సహాయ కార్యదర్శిగా ఒ ర్సు వెంకటేష్, కోశాధికారిగా వాస శివకృష్ణ, ప్రచార కార్యదర్శిగా చిట్టి మల్ల సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సురేందర్, నాగలి



శీను ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, యూనియన్ జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పెరిక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నా రోజు సైదాచారి, నాయకులు రాములు, ఆంజనేయులు తదితరులున్నారు.

# విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**మాడుగులపల్లి, మార్చ్ 01ప్రభాత వార్త**

రోడ్డుభద్రత,రహదారి పై ప్రమాదాల నివారణకు,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలో, మాడుగులపల్లి టోల్ ప్లాజావద్ద మిర్యాలగూడిఎస్పి రాజా శేఖర్ రాజు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు జరిపినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 11మంది డ్రైవర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో, మద్యం తాగి వాహనాలు నడుపుతు పట్టుబడ్డట్లు. అట్టి వాహనాలను సీజ్ చేసి, వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తున్నారని,వివిధ రూపాలలో ప్రజలకు, వాహన దారులకు, డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.



వారి వెంట మిర్యాలగూడ రూరల్ సీ ఐ ప్రసాద్, మాడుగులపల్లి ఎస్ ఐ క్రిష్ణయ్య, వేములపల్లి ఎస్ ఐ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది టోల్ ప్లాజా సిబ్బంది తదితరులున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

**వేములపల్లి, మార్చి 01ప్రభాతవార్త**

వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయల కాలం నుండి ప్రసిద్ధి శ్రీ రామలింగేశ్వర జాతర రాష్ట్రస్థాయి కబడ్డీ, కోలాటం క్రీడలను ఆదివారం దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ తో కలిసి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు. అనంతరం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్,ఎలికంటి భరత్,ఎస్సై వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్లు సాలెం రాజు, గంట స్వాతి నరసయ్య,పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి



కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి ౹్మ, కాంగ్రెస్ మండల నాయకులు రావు ఎల్లారెడ్డి,రవీందర్ రెడ్డి,ధర్మకర్తలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో కంఠమహేశ్వర స్వామి ఘనంగా వార్షికోత్సవాలు

**జాజిరెడ్డిగూడెం, మార్చి 01 (ప్రభాత వార్త)**

:జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలో గౌడ కులదైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం 2వ వార్షికోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వారితో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకన్నకు శాలువా, పూలమాలలతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కారింగుల నాగరాజు, నాయకులు కర్నాటి మురళి, కారింగుల రాంమూర్తి, మధు, వనం భాస్కర్, పుల్కరం రవి, బంటు నరేష్, కారింగుల అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు దేహదారుధ్యానికి ఉపయోగపడతాయి

**రామన్నపేట, మార్చి1 ప్రభాతవా**

యువత క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని, క్రీడలు దేహదారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాసు విక్రమ్ అన్నారు. గ్రామంలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు నిర్వహించే 45వ



తెలంగాణ స్టేట్ లెవెల్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ క్రీడాకారులకు ఆయన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను భోజన సదుపాయ ఏర్పాట్లు అందించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడారు. ఆయన వెంట ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డు సభ్యులు వరికుప్పల స్వామి, చిన్నలక్షి ౹్మ శంకరమ్మ, రేపాక యాదయ్య, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, కంబాలపల్లి సత్తయ్య, కప్పల మంగమ్మ రాజు షూటింగ్ బాల్ క్రీడాకారులు నిర్వాహకులు గ్రామ సీనియర్ నాయకుడు మందడి శ్రీధర్ రెడ్డి, ఈర్లపల్లి మల్లయ్య, మంటి లింగస్వామి కూడా నల్ల భాస్కర్, చిన్నపాక శ్రీనివాస్, బాలు, గర్దాసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం

**మిర్యాలగూడ, మార్చి 1. ప్రభాతవార్త:.**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరుల ఆశలను సాధిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైదసత్యం మాదిగ అన్నారు. మిర్యాలగూడ మండల కేంద్రంలో సంఘం నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం లో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో గత మూడు దశాబ్దాలుగా జరిగిన వర్గీకరణ పోరులో సాధించిన వర్గీకరణ ఫలాలను మాదిగలందరూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా విద్యా, ఉద్యోగ రంగాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర నాగరాజు మాదిగ, అంబేద్కర్ పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ మాదిగ, నాయకులు భరణి,శ్యాం కుమార్ మాదిగ, సురేష్, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం సల్మాన్ మాదిగ, సంఘం జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ మాదిగ, బొంగరాల వెంకటేశ్వర్లు, మురళి సూరన్న, శ్రీకాంత్, వెంకటేష్,కిరణ్, శంకర్, రోహిత్ తదితరులున్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**మాడుగులపల్లి,మార్చి 1. ప్రభాతవార్త:.**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను గ్రామ గ్రామ ఏర్పాటు చేయాలనీ, ఆ మహనీయుడి త్యాగాలను భావి తరాలకు తెలియ పరచాలని,అయన ఆశయాలను,కన్న కళలను యువత సాదించాలని అన్నారు.ముక్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన యువత అయన మార్గంలో ఉన్నత పౌరులుగా ఎదిగేందు కు కృషి చేయాలనీ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం మారయ్య మాట్లాడారు. కార్యక్రమం సంఘం కార్యవర్గ సభ్యులు ఆదిమల్ల జానకి రాములు, కొండ్రా మహేష్, కొండ్రా సాలయ్య, బొప్పని మధు, ఆదిమల్ల అశోక్, పల్లా సుధాకర్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# వలస కూలి పై అడవి పంది దాడి

**భూదాన్ పోచంపల్లి,మార్చ్ 01,ప్రభాతవార్త**

:వలస కూలి పై అడవి పంది దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆదివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని ధోతి గూడెం గ్రామంలో రైతు కూలీ పని కోసం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకనపల్లి నుంచి వచ్చిన వలస కూలి పాలకుర్తి వెంకటేశ్వర్లు పనిచేస్తున్న ప్రదేశంలోకి అడవి పంది ఒక్కసారిగా అతనిపై దాడి చేయడం వలన తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్నవారు108 కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకున్న అంబులెన్స్ అతనిని బీబీనగర్ హాస్పిటల్ కి తరలించారు. 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషి యన్ విశ్వం వెంటనే ప్రథమ చికిత్స అందిస్తూ గాయాల పాలైన వెంకటేశ్వర్లుకు మనో ధైర్యాన్ని నింపుతూ వైద్యులు సూచించిన మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 1, ప్రభాత వార్త :**
హుజూర్ నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి రామ స్వామి గట్టు వద్ద ప్రభుత్వం పంపిణీ చేయాలనుకుంటున్న సింగిల్ బెడ్ రూమ్ 2,160 ఇండ్ల లో అన్ని వర్గాల కార్మికు లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి సొంత ఇల్లు ఇవ్వాలని సి ఐ టి యు అనుబంధ భవన నిర్మా ణ కార్మిక సంఘం రాష్ట్ర సహా య కార్యదర్శి కొత్తపల్లి శివకృష్ణ కోరారు. పట్టణం లోని సీ ఐ టి యు కార్యాలయంలో ఆదివారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరి ష్కారం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. సాంకే తిక కారణాలతో కార్మికులకు చెందాల్సిన వెల్ఫేర్ బోర్డు నిధు లను అందకుండా చేస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెన్యు వల్ గడువు దాటిన కార్మికులు తిరిగి నమోదు చేసుకున్నప్పటి కీ సంక్షేమ పథకాలు నిలిపివే యడం అన్యాయమన్నారు. 2025 లో బోర్డులో నమోదైన కార్మికుల జాబితాను ఇన్సూ రెన్స్ కంపెనీకి ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 13 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు



నిర్వహించే ధర్నా ను విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ సమావేశం లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి అంజయ్య, నాయకులు కంచు పాటి రాంబాబు, పల్లపు రామ కృష్ణ ఉపతల వెంకన్న, షేక్ నా గుల్ మీరా, గుండు వెంకన్న, నాగేంద్రబాబు, ధారా శ్యామ్, ఎల్లయ్య, ములకలపల్లి పద్మ, నాగమ్మ, వెంకటేశ్వర్లు, వీర స్వామి, నరేష్, నాగయ్య శ్రీను సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 1,ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని కార్మికులందరికీ ప్రభు త్వ పథకాలు అందించేం దుకు కృషి చేయాలనీ ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పట్టణ ఐఎన్టీయూసీ కౌన్సిల్ సమావేశం నియోజకవర్గ ఐ ఎన్ టి సి అధ్యక్షులు బెల్లం కొం డ గురవయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించా రు ఈ సమావేశానికి అతిథు లుగా మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లి కార్జున్ రావుల తో పాటు పాల్గొని ఆయన మాట్లా డుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజక వర్గం లో అనేక అభివృద్ధి, కార్యక్రమాలు, పథకా లతో హుజూర్ నగర్ ను అభివృ ద్ధిలోకి ముందుకు తీసుకె ళుతున్నారని అన్నారు. ఫణిగిరి గట్టు వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లలో కార్మి కులకు అధిక మొత్తంలో అందించే విధంగా మున్సి పల్ పాలకవర్గం సహకరిం చాలని కోరారు. చైర్మన్ వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, తన్నీరు మల్లికార్జున రావు లు మాట్లా డుతూ మంత్రి సహకారంతో పట్టణ సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు వెళ్తున్నామని, ప్రభుత్వ పథకాల లో కార్మిక కర్షక, పేద వర్గాలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, ఐ ఎన్ టియు సి పట్టణ అధ్యక్షులు, పాశం రామరాజు యాదవ్ ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, రైస్ మిల్ డ్రైవ ర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ఫ్రూట్ మర్చం ట్ యూనియన్ అధ్య క్షులు మద్దం నాగేందర్, ఎస్ డబ్ల్యూ సి గోదామ్స్ యూ ని యన్ అధ్యక్షులు కందుల వెంకన్న,సివిల్ సప్లయ్ యూని యన్ అధ్యక్షులు పెట్టి వేండర్స్ యూనియన్ అధ్యక్షురాలు లలిత భవన నిర్మిణ కార్మిక సంఘం అధ్యక్షులు ఇన్నారెడ్డి, లైట్ మోటార్స్ యూనియన్ అధ్యక్షులు ఏదుల నర్సిం హా రావు, మేక పోతుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# అమరుల త్యాగాలతో వర్గీకరణ ఫలాలు

**గరిడేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త :**



అమరుల త్యాగాల ఫలితంగానే వర్గీకరణ ఫలాలను సాధించామని గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం మాదిగ అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ ఆధ్వర్యంలో 30 ఏళ్ల సుదీర్ఘ అలుపెరగని ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంతో ఎంతోమంది అమరులు అయ్యారని, ఉద్యమ బాటలో నడుస్తూ అసువులు బాసారని తెలిపారు. ఉద్యమంలో అమరులు అయిన వీరుల త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ ఫలాలను అనుభవిస్తున్నారని వారు గుర్తు చేశారు. నేడు విద్యాపరంగా, రాజకీయంగా, ప్రతి రంగంలో ఎస్సీ వర్గీకరణ ఫలాలను భవిష్యత్తు తరాలు అనుభవించే అవకాశం కలిగిందన్నారు. ప్రతి ఏడాది మార్చి 1వ తేదీన అమరుల దినోత్సవం గా జరుపుకోవాలని వారికి నివాళులు అర్పించడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, ఎం జె ఎఫ్ అధ్యక్షులు బరిగెల విజయ్ కుమార్, అప్పన్నపేట గ్రామ ఉపాధ్యక్షులు రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, గరిడేపల్లి ఎంఆర్పిఎస్ సభ్యులు మచ్చ వేణు, మచ్చ సురేష్, బొజ్జ వెంకటేష్, నందిపాటి రవి, పిట్ట నాగరాజు, కొత్తపల్లి పవన్, పిట్ట గోపి, మచ్చ ఆదాం, పిట్ట రేవంత్, పిట్ట చిట్టిబాబు, ఆలంపల్లి శేఖర్, పిట్ట నాగేంద్రబాబు, ఇర్మియ, సిద్దు, చందాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రమాదకారిగా అమెరికా



**గరిడేపల్లి, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రపంచానికి అమెరికా దేశం ప్రమాదకారిగా మారుతుందని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన గరిడేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమరిక వ్యవహరిస్తున్న సామ్రాజ్య వాద చర్యలు అత్యంత ప్రమాద కరంగా మారుతున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు దాడులు చేసి ఆ దేశ అధ్యక్షుడిని చంపడం అత్యంత ధారణ విషయమని దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. అమెరికా యుద్ధోన్మాద చర్యలను భారత ప్రభుత్వం కూడా తీవ్రంగా ఖండించి వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా దేశానికి రెండవసారి అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన అనంతరం ఆయనకు తోచిన విధంగా, నచ్చిన విధంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల తారిఫ్ల పేరుతో ట్రంప్ గిట్టని దేశాలను భయపెడుతూ దారికి తెచ్చుకుంటున్నాడని, తన మాట వినని దేశాన్ని ఆ దేశంతో ప్రపంచానికి ప్రమాదం ఉందనే సాకులు చూపుతూ యుద్దాలను ప్రకటిస్తున్నాడని ఆరోపించారు. ఇరాక్ లాంటి స్వతంత్ర దేశాలపై దాడులు చేసి ఆ దేశ అధ్యక్షులను చంపడం దారుణం అన్నారు. కొన్ని రోజుల క్రితం తన మాట వినని వెనిజులా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అమెరికా చట్టాల ప్రకారం విచారణ చేసి అమెరికా దేశంలోనే శిక్ష విధించాలని కోరడం ఏ ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఆయన ప్రశ్నించారు. వెనుజులా పై దాడి చేసింది కేవలం ఆ దేశం నుంచి ఆయిల్ ను పొందటానికి మాత్రమేనని ప్రపంచ ప్రజలందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. తన మాట వినని దేశాలపై, తన మిత్ర దేశాలైన ఇజ్రాయిల్ లాంటి వారిని కలుపుకుని దాడులు చేసి తనకు గిట్టని దేశాలపై యుద్ధాలు ప్రకటించి ఆ దేశాల్లో అశాంతిని సృష్టించి పబ్బం గడుపుకోవటం అమెరికాకు పరిపాటిగా మారిందని విమర్శించారు. అమెరికా దాని మిత్ర పక్షాల చర్యలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించి ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.




# కౌన్సిలర్ దొండపాటికి ఘన సన్మానం

**నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీ కి 3వ వార్డు కౌన్సిలరగా గెలుపొందిన దొండపాటి అప్పిరెడ్డిని ఆదివారం బిఆర్ ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున లు పుష్పగుచ్ఛ అందజేసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య, మాతంగి శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రాములు, పగిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**నేరేడుచర్ల మార్చి 1 ప్రభాతవార్త**



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఆదివారం నేరేడు చర్లలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఎస్ సి వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటానికి ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలోపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ, సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ, గ్రామ శాఖ అధ్యక్ష లు మిడతపల్లి శ్రీను ఆరే శ్రీకాంత్ మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు సోమయ్య రాజేష్ రాకేష్ సోములు సామ్రాట్ భారతమ్మ సుజాత నాగమణి తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా సూర్య అర్చనలు, గోమాతకు పూజలు

**మేళ్ళచెర్వు మార్చి 01 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భ ముగా శ్రీ సూర్యదేవునికి అర్చనలు, అభిషేకములు, ఆరాధనలు, సూర్యనమస్కారములు, గోమాతకు ప్రత్యేకపూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశార్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మాదిగ ఉపకులాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

యాదగిరిగుట్ట మార్చి 01 (ప్రభాతవార్త ):



విద్యా వైద్య రాజకీయ రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ అన్నారు. రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని శీది వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ చేసిన నమ్మక ద్రోహానికి ఎందరో మాదిగ వీరులు బలయ్యారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది ఎంతోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని మరియు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగలు చేస్తున్న పోరాటంలో అమరులైన పొన్నాల సురేంద్ర మాదిగ దామోదర్ మాదిగ మహేష్ మాదిగ, భారతి మాదిగ ల చిత్రపటాలకు అయిన పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షులు గోపి నాగరాజు మాదిగ ఎంఈ ఎఫ్ మండల నాయకులు, గాయాపాక నర్సింగ్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు గ్యాదపాక దానయ్య మాదిగ బిట్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# యాదాద్రిలో ప్రారంభమైన నిత్య కళ్యాణం

యాదగిరిగుట్ట మార్చ్01 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గత 11 రోజులుగా స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని రద్దు చేసిన నిత్య కళ్యాణం శాశ్వత పూజలను తిరిగి ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవాలను ఉదయం పంచామృతాలతో అభిషేకంచి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేక పీఠంపై అధిష్ఠింప జేసి నిత్య కళ్యాణం పూర్తి చేశారు. ఈ నిత్య కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాసచార్యులు శ్రీనాథ్ ఆధ్వర్యంలో వజ్జల లక్ష్మణా చార్యులు అరుణ్ కుమార్ ఆచార్యులు అధికారులు ఆలయ ఏఈఓ రఘు, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి కి పెరిగిన భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట మార్చ్ 01 (ప్రభాతవార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ జరిగింది. గర్భాలయం, విష్ణు పుష్కరిణి ,ఆలయ పరిస రాలు, క్యూలైన్లు, శీఘ్ర దర్శనం తదితర దేవాలయ ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడయి. స్వామి అమ్మవార్లను దర్శిం చుకో వడానికి భక్తులు ఉద యం నుంచి క్యూ లైన్ లో బారులు తీరారు. కొండపైన 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ లను దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం కు సుమారు మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. శీఘ్ర దర్శనానికి సైతం గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. తులసి కాటేజీ, దేవస్థానం పరిసరాలలో వసతి గదులు దొరకని భక్తులకు కొండకింద విష్ణు పుష్కరణ సమీపంలో డార్మెటరీ హాల్ లో భక్తులు సేద తీరారు. సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు దేవస్థానం అధికారులు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులు విష్ణు పుష్కరణి లో పుణ్య స్థానాలను ఆచరించారు. లడ్డు పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేశారు.

# నెరవేరిన పేదల సొంతింటి కల

. రాజపేట మార్చి 1 ప్రభాతవార్త



రాజపేట మండల రఘునాథపురం గ్రామంలో 5వ వార్డు కు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంగలదాస్ సంధ్య సిద్ధులు దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ..5 లక్షల ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి నూతన గృహ ప్రవేశ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య, ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కటకం ప్రశాంత్, బల్ల హరీష్, కటకం గణేష్, ఎంగలదాస్ వెంకటేష్, బింగి గణేష్, బింగి సత్యనారాయణ, ఎంగలదాస్ యాదగిరి, చల్లూరి చిన్న పోషయ్య, గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# అమరులైన మాదిగల సేవలు చిరస్మరణీయం



ఆలేరు, మార్చి 1, ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగల సేవలు చిరస్మరణీయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో అమరులైన మాదిగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది ఎన్నోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని పేర్కొన్నారు. తెలంగాణలో ఎస్సీలకు కొనసాగుతున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం పెంచి అమలు చేయాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు , పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి , అలాగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ మండల నాయకులు గ్యార భిక్షపతి మాదిగ, తక్కెళ్ల బాలరాజ్ , కునూరి దుర్గ ప్రసాద్ , సుంచు బాలయ్య , వెల్దండి ఎల్లయ్య , కందుల దిలీప్ కుమార్ , బొల్లం రమేష్ , గూడెపు ఉదయ్ , కల్లెపు కేశవులు , పంగ దశరథ , పర్రె ప్రభాకర్ , గుండ్లగూడెం సంపత్ , పల్లెర్ల అంజయ్య , పుల్లూరి వినోద్ , గంధమల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట మార్చి 01 (ప్రభాత వార్త ):



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం సమాచార హక్కు శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లో వేరువేరుగా స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు ఆలయ అర్చకులు వచ్చిన అతిథులకు పూలమాలతో స్వాగతం చెప్పి గర్భాలయంలో స్వామి అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు ప్రముఖులకు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తాండూర్ వెంకటాచార్యులు మాధవా చార్యులు లక్ష్మణ ఆచార్యులు శ్రీధరాచార్యులు అధికారులు ఆలయ ఏఈఓ రఘు సీతయ్య తదితరులు పాల్గొన్నారు.




# యువత క్రీడల్లో రాణించాలి




ఆలేరు, మార్చి 01, ప్రభాతవార్త :

యువత క్రీడల్లో రాణించాలని నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు అన్నారు. ఆదివారం ఆలేరు హై స్కూల్ ప్రాంగణంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టాలెంట్ టెస్ట్, చెస్, క్యారం వంటి విభిన్న క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వం పెరిగి, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ అలవడుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే అవకాశాలను కల్పిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, సారాబ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం

రాజపేట మార్చి 1 ప్రభాతవా

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఆదివారం మురికి కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంట్రాక్టర్ గొడిషెల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సభకు వెళ్లిన ఉద్యమకారులు..



.రాజపేట మార్చి: 01,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే అమలు చేయాలని రాజపేట మండలం తెలంగాణ సాధన ఉద్యమకారులు డిమాండ్ చేశారు. రాజపేట మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షుడు మారోజు కుమార స్వామి ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని వారి ఆహ్వానం మేరకు సభకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వీలైనంత తొందరగా కమిటీ వేసి తెలంగాణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి, న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ, బిల్ల శ్రీను, నాగిర్తి రాజిరెడ్డి, బోళ్ల రాఘవరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, చింతల దాసు, శివశంకర్, వేములగోపి, మంచాల స్వరూప , ఉచ్చెంతల బాలయ్య, కాయితి బాల్రెడ్డి, కలకుంట్ల పోచయ్య, రామిడి నరేందర్, బి. వాణి,, ఆకిరెడ్డి నరసింహులు, నీల బిక్షపతి, జెల్ల వెంకటయ్య బొడ్డు శంకర్, సుధాకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో ప్రధాన వీధిలో ప్రదర్శన నిర్వహించారు. నినాదాలు చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో కరీంనగర్ సభకు బయలుదేరారు.

# సంప్రదాయ రంగులతో హోళీ జరుపుకోవాలి



**ఇతరులను ఇబ్బందులకు గురిచేకుండ హోలీ ఉత్సవం జరుపుకోవాలి.**
**ఇష్టపడని వారిపై రంగులు చల్లోద్దు.**
**.. కె.నరసింహ, ఎస్పి.**

**సూర్యాపేట, మార్చి01 ప్రభాతవార్త**

:హోలీ పండుగ సందర్భంగా ఉత్సవం జరుపుకునే వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ సంతోషకర వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై క్రమశిక్షణతో ఉండాలి అని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో పరిసరాలను గమనించాలని కోరారు. రంగులు ఇష్టపడని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లవద్దు అని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడకకూడద కోరారు. ఉత్సవం విషాదం కాకూడదు అని అన్నారు.రసాయన రంగులు ఉపయోగిస్తే అనారోగ్యం కలిగే అవకాశం ఉన్నది, కావున సంప్రదాయ రంగులతో హోళీ జరుపుకోవాలని కోరారు. నివాసాలపై, ప్రార్థనా మందిరాలపై రంగులు చల్లకూడదు. పండుగ అంతరం ఎవరుకుడా లోతైన నీటిలోకి, నీటి ప్రవాహం ఉన్న కాల్వలోకి ఈతలకు వెళ్ళకూడదు. తొందరపాటు, అత్యుత్సాంతో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఇతరులను, మహిళలను గౌరవించాలి అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వీధుల్లో , బహిరంగ ప్రదేశాలలో గుంపుగా ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాల కదలికలను నిషేధం గలదు. ఇవి శాంతిభద్రతలకు విఘాతం లేదా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తాయి.జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది, గుంపులుగా చేరడం, సభలు, సమావేశాలు, ఊరేగింపులపై నిషేధాజ్ఞలు ఉన్నాయి అని ఎస్పి గారు గుర్తు చేశారు. పోలీసు సూచనలు, నియమాల ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**.సూర్యాపేట, మార్చి 01, ప్రభాతవార్త**

వైద్య శిబిరాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం బ్రాహ్మణ కల్యాణ మండపం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ కే ఆర్ కన్స్రక్షన్ సంకినేని కృష్ణారావు సహకారంతో శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ వారు ఏర్పాటుచేసిన క్యాంపుకు చైర్మన్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషికి కండ్లు చాలా ఉపయోగమని అన్నారు. ఎంతోమంది పేదవాళ్లు కంటి వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికి ఇది ఎంతో ఉపయోగమని అన్నారు.నేత్ర పరీక్షలపై నిరక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని కోరారు.40 సంవత్సరాలు దాటిన వారు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్య, క్రీడ, సంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. సూర్యాపేటలో శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ వారు 10వ సారి ఉచిత మెడికల్ క్యాంపును



ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి క్యాంపులో 50 మందికి కంటి ఆపరేషన్ చేసి ఉచిత మందులు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర పౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య, గౌరవ సలహాదారులు బత్తిని దామోదర్ రెడ్డి, కట్ట కోల పూర్ణ చంద్రరావు, యాస రాం కుమార్ రెడ్డి, రుద్రంగి కాళిదాసు, మందడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహానగరాలకు దీటుగా హర్ష గ్రానైట్స్,ప్రారంభం

**సూర్యాపేట, మార్చి 01, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలు చేసే అభిరుచి మేరకు మహానగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో హర్ష గ్రానైట్స్ ప్రారంభించుకోవడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో నూతనంగా ఏర్పాటుచేసిన హర్ష గ్రానైట్స్ మార్బుల్స్ టైల్స్ షోరూం గోదామును వారు ప్రారంభించి మాట్లాడారు. దాదాపు 150 రకాలతో మహానగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో మార్బుల్స్ టైల్స్ షో రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్క్వేర్ ఫీట్ రూ 33నుంచి



133వరకు ఉంచడం జరిగిందన్నారు. నిర్వాహకులకు నాగోల్ లో కేంద్రం ఉండడంతో సూర్యాపేటలో కూడా ఉండాలని ఆలోచనతో ట్రాన్స్పోర్ట్ ఇబ్బందిని నివారించేందుకు ఇక్కడే షోరూం గోదాం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అతిపెద్ద విస్తీర్ణంలో అందరి అభిరుచి మేరకు హర్ష గ్రానైట్ మార్బుల్ టేల్స్ షోరూం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈ నామ్ 2.వీ రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి.**

**సూర్యాపేట, మార్చ్ 01, ప్రభాతవార్త:**

ఈ నామ్ 2.వీ రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ఈ నామ్ 2.వీ అమలులో భాగంగా రైతులు వారి యొక్క వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకొనుటకు ఈ నామ్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ నామ్ 2.వీ రైతు రిజిస్ట్రేషన్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అమలు అవుతున్న ఈ నామ్ 1.వీ పాత విధానంను నవీకరించి (అప్డేట్), ఈ నామ్ 2.వీ నూతన విధానంను భారత ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందని తెలుపుతూ, పాత విధానంలో రైతులు వారి యొక్క సరుకులు అమ్ముకునేందుకు మార్కెట్ యార్డునకు వచ్చిన సమయంలో గేట్ ఎంట్రీ నందు రైతు పేరు, ఊరి పేరు,సరుకు వివరములు,బస్తాల సంఖ్య, వాహనం వివరములు, కమిషన్ దారు పేరు చెప్పవలసి ఉండేదనీ,ఇప్పుడు అమలులోకి వచ్చిన ఈ నామ్ కొత్త విధానం నందు కూడా అట్టి వివరములతో పాటు రైతు యొక్క ఫోన్ నెంబర్ మరియు పుట్టిన తేదీ కొరకు ఆధార్ కార్డు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఇట్టి విధానం నందు ఒక్కసారి రైతులు వారి యొక్క పేరును రిజిస్ట్రేషన్ చేసుకున్న యెడల వారు మళ్లీ మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపి ఉన్నారు.అదేవిధంగా రైతులు ఊర్లలో వారియొక్క వ్యవసాయ ఉత్పత్తులను దళారులకు అమ్మి మోసపోవద్దని, మార్కెట్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు. రైతులకు నిరంతరం మంచినీరు, విశ్రాంతి గదులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.కావున రైతు సోదరులందరూ ఇటువంటి విషయాన్ని గమనించి మీయొక్క వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ లోనే అమ్ముకోవాలని సూచిస్తూ మీ యొక్క వివరములను ఈనమ్ 2.0 విధానం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి,రెగ్యులర్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్స్,అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## లక్ష్యసాధనకు కృషి చేయాలి

**.నూతనకల్.. మార్చ్ 01 ప్రభాత వార్త..**



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అట్టి లక్ష్యసాధనకు కృషి చేయాలనీ కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక తయారు చేసుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, ముగుళ్ళ వెంకటనారాయణ,బిక్కి రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెలలో పూర్తి 30 పనిదినాలు కల్పించాలి



**సూర్యాపేట, మార్చి 1 ప్రభాత వార్త :**

సూర్యాపేట డివిజన్‌కు చెందిన విద్యుత్ మీటర్ రీడర్ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విద్యుత్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మీటర్ రీడర్లు గత 20 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్నారని తెలిపారు. మీటర్ రీడింగ్ మాత్రమే కాకుండా లైన్‌మన్ పనులు కూడా నిర్వర్తిస్తూ ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్ స్తంభాలు ఎక్కి బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.అయితే నెలలో కొద్ది రోజులు మాత్రమే పని దొరకడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మిగతా రోజుల్లో ఉపాధి లేక కుటుంబాలు కష్టాల్లో ఉన్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ యాజమాన్యం వెంటనే స్పందించి పీసు రేటు విధానాన్ని రద్దు చేసి నెలలో పూర్తి 30 పనిదినాలు కల్పించాలని, జీఓ నెం.11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లుగా నియమించి ఆర్టిజన్లుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు.మీటర్ రీడర్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విధులకు హాజరు కాకుండా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈరోజు నుంచి మీటర్ రీడింగ్ పనులను నిలిపివేసి, రేపు హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయిల్లా విద్యాసాగర్‌తో పాటు మహేష్, ప్రవీణ్, మద్దెల సాయి, చిలుక శ్యామ్, అభినవ్, విష్ణు, మహమ్మద్, షఫీ, శ్రీకాంత్, నవీన్, సురేందర్, వెంకటేశ్వర్లు, భార్గవ్, గణేష్, శివాజీ, పృద్వి, శరత్, సందీప్, ఆంజనేయులు, మహేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# గాదె శీనన్న త్యాగం మనకు మార్గదర్శకం మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 1 ప్రభాతవార్త**

గాదె శ్రీనన్న నేటి యువతరానికి ఆదర్శం కావాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ సిపిఎం ఉద్యమ నిర్మాణ కర్త, అమరవీరుడు కామ్రేడ్ గాదె శ్రీనివాస్ రెడ్డి 44 వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించి వారి స్థూపం వద్ద నివాళులర్పించి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భూమి హక్కులు,కార్మిక–రైతుల హక్కుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని, అటువంటి పోరాట స్ఫూర్తి మార్గాన్ని మనకు చూపించారన్నారు. సిపిఎం పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల ఎదురుకుంటున్న సమస్యలపై రాజులేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలని పేర్కొన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదవారు నివసిస్తున్నటువంటి



ఇండ్ల పై, భూములపై అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదే పద్మమ్మ,గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, పిల్లుట్ల సైదులు,పాదురి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడి రెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రామ్ రెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కులా సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# చెరువు అలుగుల పరమత్తులు చేపట్టి పంటలను కాపాడాలి

**భువనగిరి రూరల్ మార్చి 1 ప్రభాతవార్త ..**

భువనగిరి పెద్ద చెరువుకు సంబంధించి రెండు అలుగు కాల్వలను పునర్నిర్మాణం చేసి రైతుల పంట పొలాలను కాపాడాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ రైతులతో కలిసి స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన పునర్నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన రైతుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు, కాలేశ్వరం ప్రాజెక్ట్ ఈఈకి ఆదేశాలు జారీ చేసినట్లు ప్రమోద్ కుమార్ తెలిపారు.



ఈకార్యక్రమంలో రైతులు నక్కల ముత్యాలు, ఆంజనేయులు, పాక గోపాల్, కుచ్చుల సత్యనారాయణ, పచ్చల కట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు, కుచ్చుల వెంకటేష్,మహమ్మద్ అలీ మద్దీన్,భూషపాక జగన్, ఊదర నరసింహ, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి లక్ష పుష్పార్చ

**భూదాన్ పోచంపల్లి,మార్చి 1 ప్రభాతవార్త**



మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున స్వామివారికి అభిషేకం, లక్ష పుష్పార్చన కార్యక్రమము ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్, మోటె మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేషాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గునిగంటి సుభాష్ గౌడ్, జోగు బుచ్చిబాబు, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, నక్క శ్రీనివాస్ గౌడ్,పోణమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్,మూషం శీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, జినుకల కుమార్, చేరాల శ్రీకాంత్,కోట మహేందర్ రెడ్డి,చేరాల మహేందర్,శెట్టి మణి శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన కార్తీక చార్యులు, మరింగంటి గిరిధరచార్యులు,మరింగంటి చక్రధరచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూర్ రూరల్ మార్చి 1 ప్రభాతవార్త**

మోత్కూర్ పరిధిలోని కొండాపురం గ్రామంలో మన్నె సత్యనారాయణ అనారోగ్య కారణంతో గత కొద్ది రోజుల క్రితం మరణించారు. కుటుంబానికి అండగా మేముంటామని మన్నే వారు ఆదివారం 20500 ఆర్థిక సాయం మన్నే సత్యనారాయణ భార్య మన్నె అండాలకు, కుమారుడు శివప్రసాద్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్నె సోమయ్య, మన్నె నర్సయ్య, మన్నె శ్రీను, మన్నె నవీను, మన్నే సత్యనారాయణ, మన్నె వెంకటేశు, మన్నె నరేష్, మన్నె నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



# వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్యాపేట టౌన్, మార్చి 01, ప్రభాతవార్త:**

జర్నలిస్ట్ లు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం అభినందనీయ మని వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి, వైదురాలు దివ్య, ఆసుపత్రి నిర్వాహకులు బయ్య దయాకర్ లు అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి ఈసీజీ, బీపీ, షుగర్, ఊపిరితిత్తులకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని బాలుర హైస్కూల్లో ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో ప్రభుత్వాలు మార్చే శక్తి జర్నలిస్టులకు ఉందని, నిరంతరం వార్తా న్యూస్ కవరేజ్ కొరకు వెళుతుంటారని కాబట్టి ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను స్క్రీనింగ్ చేస్తే ఆరోగ్య సమస్యలను గుర్తించి నయం చేసే ఛాన్స్ ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిరక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టి యు డబ్ల్యు జె, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం శుభపరిణామమని అన్నారు. టి యు డబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఎలాంటి వేతనాలు లేకున్న జీవితాలను పణంగా పెట్టి ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆసుపత్రి నిర్వాహకులకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మంచి ఫిట్నెస్ కలిగి ఉండాలని కోరారు. టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా 24 గంటలు ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వైద్య శిబిరం ఏర్పాటు మంచి ఆలోచన అని తెలిపారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే 143 జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య యాదవ్, సీనియర్ జర్నలిస్టు, జహంగీర్ సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాసరెడ్డి, బచ్చు పురుషోత్తం, వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య గౌడ్, గుంటి శ్రీను, పెనుగొండ మల్లికార్జున్, కొండ్లె కృష్ణయ్య, మామిడి శంకర్, తండు వెంకన్న గౌడ్, దోసపాటి అజయ్ కుమార్, వాసా చంద్రశేఖర్, జహీర్, శ్రీనివాస్, సుమన్, రమేష్, సూర్య,వెన్నె ల ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, మధు,చైతన్య, రియాజ్, రేష్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించినందుకు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు ఎవరికైనా వెన్నెల ఆసుపత్రిలో ఓపి ఫీజు లేకుండా ఉచితంగా చూస్తామని డాక్టర్ నరేష్ నిర్వాకులు దయాకర్ హామీ ఇచ్చారు




# ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు

**అడ్డగూడూరు, మార్చి 01 ప్రభాత వార్త:**



అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బొడ్డుగూడెం గ్రామానికి చెందిన కురిమిల్ల ఉమా తమ అత్త పద్మ, మామ సోమయ్యలు తనపై శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నారని ఆదివారం మధ్యాహ్నం తన ఇంటికి వచ్చి దాడి చేశారని 100 కాల్ లో ద్వారా ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ వెంకటరెడ్డితో పాటు బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, రాజశేఖర రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై విచారణ జరిపారు. అనంతరం పిర్యాదిదారు నుండి ఫిర్యాదు స్వీకరించి అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఫిర్యాదుదారురాలికి ప్రతిని అందజేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో మహిళలు, చిన్నపిల్లలు లేదా ఎవరైనా నేరానికి గురైనట్లయితే వెంటనే 100 నంబర్కు డయల్ చేయాలని సూచించారు. కాల్ వచ్చిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అవసరమైతే అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# పెద్దమ్మ తల్లి జాతరకు 50000 రూపాయలు విరాళం

**భూదాన్ పోచంపల్లి,మార్చి 01 ప్రభాత వార్త:**



మున్సిపల్ కేంద్రంలో వచ్చేనెల 15న జరగనున్న పెద్దమ్మ తల్లి జాతరకు 50 వేల రూపాయల విరాళం మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో జినుకల బస్వరాజ్,శెట్టి శ్రీనివాస్, గవ్వల నర్సింగరావు, చింతల రామచంద్రం, పోనమోని సాయిలు, జినుకల భాష, చెక్క సాయి ప్రకాష్, కోసిన వీరేష్, గవ్వల రాజేష్,పోనమోని శ్రీకాంత్,పోనమోని శివ, జినుకల శ్రీకాంత్,పోనమోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి మొదటిదశ వార్డు సభ్యులకు శిక్ష

**అడ్డగూడూరు, మార్చి 01 ప్రభాతవార్త**

:పట్టణ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేటి నుంచి 7వ తేదీ వరకు మొదటిదశలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకరయ్య ఆదివారం తెలిపారు. మొదటి దశలో మండలంలోని అడ్డగూడూరు, చౌళ్ళరామారం, గట్టుసింగారం, కాంచనపల్లి, డీ.రేపాక, ధర్మారం, లక్ష్మీదేవికాలువ గ్రామాలకు చెందిన మొత్తం 76 మంది వార్డు సభ్యులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. నూతన ఎన్నికైన వార్డు సభ్యులు తప్పనిసరిగా శిక్షణకు హాజరై ప్రభుత్వ పథకాలపై, పంచాయతీ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎంపీడీవో సూచించారు.

# వెయ్యేళ్ల చరిత్రతో వెలుగొందుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం

**కాకతీయ శిల్ప వైభవానికి నిలువెత్తు నిదర్శనం**
**మోత్కూర్ గర్వకారణమైన చారిత్రక ఆలయం**
**రాతి శిల్పాల కళా సంపద, వెయ్యేళ్ల వైభవం**







.మోత్కూర్ మార్చ్ 01 ప్రభాతవార్త;

వేల సంవత్సరాల చరిత్రను తన రాతి హృదయంలో దాచుకున్న మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కాకతీయుల శిల్పకళా వైభవానికి ప్రత్యక్ష నిదర్శనం. చరిత్ర పుటల్లో మిగిలిపోయిన ఒక శకం యొక్క గాథను ఈనాటికీ చాటుతూ, భక్తులను తన వైపు ఆకర్షించడమే కాదు, వారిని మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ పుణ్యక్షేత్రం తొలుత విష్ణుకుండినుల కాలంలో నిర్మితమై, కాలగర్భంలో ఎన్నో మార్పులకు, పునరుద్ధరణలకు లోనైంది. అయితే, కాకతీయ సామ్రాజ్య వైభవం ఈ ప్రాంతాన్ని తాకినప్పుడు, ఈ ఆలయం కళలో, శిల్పంలో మరింత వైభవాన్ని సంతరించుకుంది. గర్భగుడి నుండి ముఖద్వారం వరకు ప్రతి అడుగులోనూ ఆ నాటి శిల్పకారుల అద్భుతమైన నైపుణ్యం ప్రతిఫలిస్తుంది. ఆలయ నిర్మాణం మొత్తం భారీ రాతి బండలతో కూర్చబడి, కాకతీయ శిల్ప సంపదకు అద్దం పడుతుంది. లోపలి రాతి స్తంభాలపై చెక్కిన సున్నితమైన శిల్పాలు, చూపరులను ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి. ప్రత్యేకించి, ఆలయ ముఖద్వారానికి ఇరువైపులా కాపలాగా నిలిచిన ద్వారపాలకుల శిల్పాలు, కాకతీయ శిల్పకళ యొక్క సామర్థ్యానికి అద్భుత ఉదాహరణలుగా నిలుస్తాయి. ఆలయ గోపురం, మండపాలు, ప్రాకారాలు అన్నీ ఆ నాటి వైభవాన్ని చాటుతూనే ఉన్నాయి. మండపంలోపల భక్తుల కోసం ఏర్పాటు చేసిన కక్ష్యాసనాలు ఎంతో చక్కగా ఉన్నాయి. గర్భగుడి మధ్యలో ఉన్న చతురస్రాకార పానవట్టంలో దాదాపు ఆరు అంగుళాల ఎత్తుగల శివలింగం ప్రతిష్ఠించబడి ఉంది. ఇక్కడి ప్రత్యేకత ఏమిటంటే, శివలింగానికి వెనుక భాగంలో సీతా, రామ, లక్ష్మణుల విగ్రహాలు ఉండడం. ఈ అర్చామూర్తులు భక్తులలో భక్తి భావాన్ని రెట్టింపు చేస్తాయి. గర్భగుడి ద్వారాలపై కలశాలు, ద్వారబంధం పైన గజలక్ష్మి శిల్పం చెక్కబడి ఉన్నాయి. ఈ ద్వారబంధం చాళుక్య శైలిలో ఉండగా, దాని పైభాగం (ప్రస్తరం) కాకతీయ శైలిని ప్రతిబింబిస్తుంది. అంతరాళం ముందు గుండ్రని రాతిబిల్ల వేసిన రంగమంటపం ఉంది. దానికి ఎదురుగా నంది విగ్రహం దర్శనమిస్తుంది. అర్ధమండపంలోని స్తంభాలన్నీ కాకతీయ శైలిలో ఉండి, వాటిపై చక్కని కళాకృతులు చెక్కబడి ఉండడం విశేషం. ఇక్కడి మరో అరుదైన అంశం ఏమిటంటే, ఆలయ ముఖద్వారం పడమర దిశగా ఉండడం. ఇది వాస్తు శాస్త్రపరంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఆలయ ప్రవేశం ముందు ఉన్న రాతి తోరణం, ఆనాటి అపూర్వమైన శిల్ప సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజు ఇక్కడ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. ఇది ఇక్కడి ప్రధాన ఆకర్షణలలో ఒకటి. కళ్యాణానికి ముందు రోజు రాత్రి, స్వామివారిని మోత్కూర్ పురవీధుల గుండా ఊరేగిస్తారు. తెల్లవారుజామున ఆలయానికి తిరిగి వచ్చిన స్వామివారిని, కాముని బస్వం తొక్కించిన తర్వాత, ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై ఆసీనులను చేస్తారు. అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరుగుతుంది. రత్నఖచిత ఆభరణాలతో అలంకరించబడిన స్వామివారి దర్శనం భక్తులకు పరవశాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంగా ఆలయంలో రంగుల వేడుకలు కూడా విశేషంగా ఉంటాయి. నాదస్వర, వేద పారాయణాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోతుంది. సౌభాగ్యం, శాంతి, ఆధ్యాత్మిక ఆనందం కోసం భక్తులు ఈ పవిత్ర స్థలాన్ని సందర్శిస్తారు. కాకతీయుల శిల్పకళా వైభవాన్ని ప్రత్యక్షంగా చూడాలనుకునే వారికి మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఒక అద్భుతమైన గమ్యస్థానంగా నిలుస్తుంది.

## మదర్ డైయిరీ అభివృద్ధికి ఎండిడిబీ కృషి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం**



**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:మదర్ డైయిరీ సంస్థ అభివృద్ధికి నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు కీలకంగా కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. గుజరాత్‌లోని నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు కార్యాలయంలో ఎన్ డిడిబి ఛైర్మన్ డాక్టర్ మినేశ్ షాతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైయిరీ ఛైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మదర్ డైయిరీ ఛైర్మన్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, మదర్ డైయిరీ బలోపేతం ద్వారా పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. డైయిరీ రంగం అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎన్ డిడిబి సహకారంతో మదర్ డైయిరీ విస్తరణ, సాంకేతిక ఆధునీకరణ, సంస్థ బలోపేతానికి చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రైతులకు శిక్షణ, పశుసంవర్ధక సేవలు, మార్కెటింగ్ సదుపాయాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం మదర్ డైయిరీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డైయిరీ రంగం బలోపేతం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి రైతుల జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని తెలిపారు.

## పోషణ్ అమలులో యాదాద్రి జిల్లా నెంబర్ వన్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజన పథకం అమలులో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి మరోసారి తన ప్రతిష్ఠను చాటుకుంది. ప్రధాన మంత్రి పోషణ్ పథకాన్ని సమర్థవంతంగా, వినూత్నంగా అమలు చేసినందుకు జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ రాష్ట్ర స్థాయి సత్కారం అందుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మధ్యాహ్న భోజన పథకం అమలులో స్మార్ట్ పద్ధతులు, పారదర్శక నిర్వహణ, సమర్థవంతమైన పర్యవేక్షణతో విశిష్ట పనితీరు కనబర్చిన అధికారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సత్కరించింది. ఈ మేరకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యా డైరెక్టర్, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ అధికారుల్లో ఇద్దరు జిల్లా విద్యాధికారులు ఉండగా, వారిలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ చోటు దక్కించుకోవడం జిల్లాకు గర్వకారణంగా మారింది. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని సమయపాలనతో, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేయడం, పాఠశాలల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టడం, విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్లే ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ఈ విజయానికి కారణమైంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యా డైరెక్టర్ డా. నవీన్ నికోలస్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే రాష్ట్రవ్యాప్తంగా పిల్లలకు పోషకాహార భోజనం సమర్థవంతంగా అందుతోందని తెలిపారు. ఈ గుర్తింపు ద్వారా విద్యాశాఖలో బాధ్యత, నిబద్ధత, ఉత్తమ సేవలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) ఎం. మదన్మోహన్, అదనపు డైరెక్టర్ ఉషారాణి పాల్గొని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణను అభినందించారు.